ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

కడప
జిల్లా వార్తలు


కళ్లద్దాలు లేకుండానే పేపరు చదువుతూ..


ఇంటిని ఊడుస్తూ..

ఈ బామ్మ పేరు తోట రంగమ్మ. ఆమె వయస్సు దాదాపు వందేళ్లు. ఈ వయస్సులోనూ ఎంతో చలాకీగా ఉంటుంది. ఆమె తెల్లవారుజామునే నిద్రలేచి కాలకృత్యాలు తీర్చుకుని పొరక చేతపట్టి ఇంటి ఆవరణమంతా శుభ్రం చేసి కల్లాపి చల్లుతుంది. స్నానమాచరించి పూజ గదిలోకి వెళ్లి దైవప్రార్థన చేస్తుంది. వెంటనే తన ఇంటికి వచ్చిన తెలుగు దినపత్రికను చదువుతుంది. అద్దాలు లేకుండానే అతి చిన్న అక్షరాలు కలిగిన పేపరును చదవడం గమనార్హం. 60 ఏళ్లు వచ్చాయంటే కళ్లు కనపడక, కాళ్లు వంగక, బీపీ, షుగర్‌కు లోనై అష్టకష్టాలు పడుతున్న నేటి పరిస్థితుల్లో తోట రంగమ్మ ఆరోగ్య రహస్యం అందరికీ స్ఫూర్తిదాయకం.


మునిమనవళ్లు, మనవరాళ్లతో తోట రంగమ్మ

బామ్మ.. భళా..


వంట చేస్తూ..

రాజంపేట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పెనగలూరు మండలం నారాయణనెల్లూరు గ్రామానికి చెందిన తోట రంగమ్మ ఆరోగ్య రహస్యం నేటి యువతకు ఎంతో స్ఫూర్తి.

ఆమెకు ముగ్గురు కుమారులు. పెద్దకుమారుడు ఉపాధ్యాయుడు, రెండో కుమారుడు కండక్టర్, మూడో కుమారుడు ఎన్‌ఆర్‌ఐ. ఆమె ముగ్గురు కుమారులకు 12 మంది సంతానం. మనుమళ్లు, మనవరాళ్లు, ముని మనమళ్లు, మనవరాళ్లు బోలెడుమంది ఉన్నారు. ఈమె స్వాతంత్ర్య ఉద్యమంలో కడప పర్యటనకు వచ్చిన మహాత్మాగాంధీని, నాటి స్వాతంత్ర్య ఉద్యమంలో మన నేతలు పడ్డ కష్టాలను కళ్లారా చూశారు. ఆమె తెల్లవారుజామునే నిద్రలేచి కాలకృత్యాలు తీర్చుకుని పొరక చేతపట్టి ఇంటి ఆవరణం అంతా శుభ్రం చేసి కల్లాపి చల్లుతుంది. స్నానమాచరించి పూజ గదిలోకి వెళ్లి దైవప్రార్థన చేస్తుంది. వెంటనే తన ఇంటికి వచ్చిన తెలుగు దినపత్రికను చదువుతుంది. అద్దాలు లేకుండానే అతి చిన్న అక్షరాలు కలిగిన పేపరును చదవడం గమనార్హం. తమ తాతల కాలం నుంచి పేపరు పఠనం వారికి అలవాటు. అందువల్లే చిన్నప్పటి నుంచి వచ్చిన అలవాటును కొనసాగిస్తూ పేపరు చదువుతోంది. ఇంకో ప్రధానమైన విషయం ఆమెకు షుగర్, బీపీ లేవు. ఆమెకు ఎటువంటి వ్యాధులు లేవు. ప్రతిరోజూ తమ మనవళ్లు, మనవరాళ్లకు కావాల్సిన వంటలు చేసి పెడుతుంది. మాంసాహారమంటే మహా ఇష్టం. అందునా గుండెకాయ వేపుడంటే మరింత ఇష్టం. చిన్నప్పటి నుంచి సంగటి, కుడుములను, రాగి రొట్టెలను బాగా తింటుంది. చేపల పులుసన్నా, నాటుకోడి పులుసన్నా మరింత ప్రియం. తెచ్చిన మాంసాన్ని, చేపల పులుసును బాగా వండి అందరికీ పెడుతోంది. ఈ సందర్భంగా ఆమెను 'ఆంధ్రజ్యోతి' పలకరించగా అనేక అంశాలు ప్రస్తావించారు.

నాపేరు తోట రంగమ్మ. నేను నందలూరు సౌమ్యనాథస్వామి ఆలయం పక్కన బ్రాహ్మణవీధిలో పుట్టాను. మా తాత వకీలు గుమస్తాగా ఉండి నందలూరులో మంచిపేరు తెచ్చుకున్నారు. మా నాన్న పసుపులేటి వెంకటస్వామి. ఆయనకు ఇద్దరు భార్యలు. నన్ను చిన్నప్పటి నుంచే మా వాళ్లు బాగా పెంచుకున్నారు. మా పెద్ద కుమారుడికి 60 ఏళ్లు. నాకు 17 ఏళ్లకే పెళ్లి చేశారు. మరో ఏడేళ్ల తర్వాత నాకు ఒక ఆడబిడ్డ పుట్టి వెంటనే చనిపోయింది. మరో 13 ఏళ్లకు ముగ్గురు మగబిడ్డలు పుట్టారు. అంటే 17 ఏళ్లకు పెళ్లైతే మరో 20 ఏళ్లకు బిడ్డలు పుట్టారు. రమారమి 37 ఏళ్లకు బిడ్డలు పుట్టారు. మా పెద్దకుమారుడికి 60 ఏళ్లు. ఆయన కూడా ఇటీవల చనిపోయాడు. అంటే నాకు ఒక సంవత్సరం అటో ఇటో వందేళ్లు వచ్చాయి. నాకు ఇప్పటికీ ఎటువంటి జబ్బులు లేవు. నా భర్త తోట రామయ్య నన్ను ఎంతో బాగా చూసుకున్నాడు. 38 ఏళ్ల క్రితం మా ఆయన చనిపోయారు. మా పుట్టిల్లు, మెట్టినిళ్లు ఇద్దరూ బంధువర్గం. మా అవ్వగారి ఊరు నారాయణనెల్లూరు. వారింటిలోనే నన్ను ఇచ్చారు. నేను పుట్టినప్పటి నుంచి ఊరు ఊరంతా బాగా కలిసి ఉండేవారు. అప్పుడు కులాలు లేవు. ఎవరికన్నా ఒక బాధ జరిగితే అందరూ దానిని పంచుకుంటారు. ఏదైనా వ్యాధి వస్తే అందరూ ధర్మాసుపత్రికి వచ్చి చూపించుకుని ఇంటికి పోతారు. ఏ జబ్బు అయినా పక్కనుండోళ్లు మనతో పాటు ఆసుపత్రికి వచ్చి అభిమానంగా పలకరిస్తే ఎంతో ధైర్యం వచ్చి వ్యాధి తగ్గిపోతుంది. ఆ రోజుల్లో బాగా పంటలు పండించేవారు. ఎక్కడ చూసినా వరి, రాగి పంటలు, సంవత్సరానికి మూడుసార్లు పండేవి. కావాల్సిన ధాన్యం ఇంటిలో ఉండేది. ఇప్పుడు అభిమానం లేదు, ఆప్యాయత లేదు. పలకరించేవారు లేరు. కలిసి ఉండేవారు అసలు లేరు. ఏంటో మా చిన్నప్పటి కాలానికి ఇప్పటి కాలానికి ఎంతో తేడా. ఇప్పటికీ నేను నా మునిమళ్లు, మనవరాళ్లతో కలిసి ఆడుతూ పాడుతూ హాయిగా ఉన్నాను. కుళ్లు, కుతంత్రాలు లేకుండా అడ్డమైనవి తినకుండా సంగటి, కుడుములు నాటుకోడి ఇలాంటివి తింటూ ఉంటే ఏ జబ్బులు కూడా రావు అంటూ తన జీవన రహస్యాన్ని తెలియజేసింది.

- ఆ బామ్మ వయస్సు నిండా నూరేళ్లు
- తెల్లవారుజామునే నిద్రలేవడం.. ఇంటి పనులన్నీ చేసేయడం..
- వంటలు చేయడంలో సిద్ధహస్తురాలు
- బీపీ, షుగర్ లేదు.. కళ్లద్దాలు అసలే ఉండవు
- వందేళ్ల తోట రంగమ్మ నేటితరానికి ఆదర్శం

Sunday Special

వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

● ఎస్పీ అశోక్‌కుమార్



కడప క్రైం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పోలీసు సిబ్బంది వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఎస్పీ ఏజీ అశోక్‌కుమార్ ఆదేశించారు. నగర శివార్లలోని పోలీసు శిక్షణ కేంద్రాన్ని (డీటీసీ) ఎస్పీ శనివారం సందర్శించారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న కానిస్టేబుల్ నుంచి ఏఎస్‌ఐ స్థాయి సిబ్బందితో ముఖాముఖి మాట్లాడి పలు అంశాలపై దిశా నిర్దేశనం చేశారు. నిరంతరం వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుంటూ మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు.. సీనియర్ పోలీసు అధికారులు, ఆయా రంగాల్లో లబ్ధప్రతిష్టులైన ఫ్యాకల్టీతో ఇస్తున్న ట్రైనింగ్ క్లాసెస్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, సమస్యలతో పోలీసుస్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదపూర్వకంగా ఓదార్పుతో మాట్లాడి వారికి సాంత్వన కలిగేలా వ్యవహరించాలని ఆదేశించారు. అనంతరం డీటీసీలోని కంప్యూటరు ల్యాబ్, ప్రిన్సిపల్ కార్యాలయం, తరగతి గదులు, పరేడ్ గ్రౌండ్, బ్యారక్‌లను పరిశీలించారు. సౌకర్యాలపై ఆరా తీశారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తేవాలని డీటీసీ డీఎస్పీ అబ్దుల్‌కరీం, ఇన్‌స్పెక్టర్ వినయ్‌కుమార్‌రెడ్డిలకు సూచించారు. ఈ సందర్భంగా శిక్షణ కేంద్రంలో ఎస్పీ ఎర్రచందనం మొక్కలు నాటారు.


కడప నగరం బిల్టప్ సమీపంలోని విజయదుర్గాదేవి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ధ్వజావరోహణం చేస్తున్న మల్లికార్జునరావు

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

● జడ్పీ సీఈఓ ఓబుళమ్మ

వేంపల్లె, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రత పారిశుధ్య సిబ్బందితో పాటు మనందరి బాధ్యత అని జిల్లా పరిషత్ సీఈఓ ఓబుళమ్మ తెలిపారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వేంపల్లెలో పారిశుధ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక అమ్మవారిశాల నుంచి బొడ్డుచావిడి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం జడ్పీ సీఈఓ పారిశుధ్య సిబ్బంది, డ్వాక్రా సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మన ప్రాంతంలో పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయడం మానుకోవాలని తెలిపారు. చెత్తబుట్టల్లోని చెత్తను పారిశుధ్య సిబ్బంది తొలగించాలని సూచించారు. అనంతరం స్వయంగా చెత్తను ఎత్తి ట్రాక్టర్‌లో వేయించారు. ప్రతి మూడవ శనివారం పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూసి అన్ని ప్రాంతాలను సందర్శించాలని ఆదేశించారు. ఎంపీడీవో కుళాయమ్మ, ఈఓ సుబ్బారెడ్డి, డీఎల్‌డీఓ శ్రీనివాస్, సచివాలయ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


వేంపల్లె అమ్మవారిశాల వద్ద పారిశుధ్య సిబ్బందితో కలిసి చెత్తను ఎత్తుతున్న జడ్పీ సీఈఓ ఓబుళమ్మ

అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలి : కలెక్టర్

కడప కలెక్టరేట్, ఫిబ్రవరి15 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ అధికారులు తమ పనితీరు మెరుగు పరచుకోవడంతో పాటు ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాలని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో పులివెందుల, జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ల పరిధిలోని తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, వీఆర్వోలు, మండల సర్వేయర్లతో రెవెన్యూ అంశాలు, చట్టాలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సేవల్లో వేగం, నాణ్యత ముఖ్యమన్నారు. పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలన్నారు. పీజీఆర్‌ఎస్‌లో అందిన దరఖాస్తులను ఆయా గ్రామాల వారీగా క్రోడీకరించుకోవాలని సూచించారు. ప్రతి వారం పీజీఆర్‌ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై ముఖ్యమంత్రి కార్యాలయం సమీక్షిస్తోందన్నారు. సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. భూముల విషయంలో పారదర్శకంగా విచారణ చేసి చట్టప్రకారం పరిష్కరించాలన్నారు. అధికారులు వారంలో నాలుగు రోజులు ఆయా గ్రామాలకు వెళ్లి అర్జీలను పారదర్శకంగా పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అసైన్డ్ భూములు, ఆర్వోఆర్, పట్టాదార్ పాస్‌పుస్తకాలు, చట్టాలు తదితర అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఆర్డీవోలు చిన్నయ్య, సాయిశ్రీ, ల్యాండ్ సర్వే ఏడీ, మురళి కృష్ణ, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


వేముల తహశీల్దారు ఇందిరా రాణికి ప్రథమ బహుమతి అందిస్తున్న కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

రెవెన్యూ అధికారులకు ప్రోత్సాహక బహుమతులు

రెవెన్యూ సదస్సుల ద్వారా భూముల సమస్యలపై అందిన అర్జీలను త్వరితగతిన పెండింగ్ లేకుండా నాణ్యమైన పరిష్కారం చూపిన తహశీల్దార్లను అభినందిస్తూ కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. వేముల తహశీల్దారు ఎం.ఇందిరారాణి, సిబ్బందికి మొదటి బహుమతి, ముద్దనూరు తహశీల్దారు వరదకిశోర్‌రెడ్డి, సిబ్బందికి రెండో బహుమతిని కలెక్టర్ అందజేశారు.

రోడ్డుభద్రతపై అవగాహన కార్యక్రమాలు

కడప క్రైం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా పోలీసుస్టేషన్ల పరిధిలోని విద్యార్థినీ విద్యార్థులకు యువతకు, ఆటో, ట్యాక్సీ లారీ డ్రైవర్లకు ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ప్రయాణించడం డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోను వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. పిల్లలపై చాలా గురుతర బాధ్యతలు ఉన్నాయని, వారి తల్లిదండ్రులు అన్నదమ్ములతో సుఖసంతోషాలతో ఉండాలంటే వారి పెద్దలకు రోడ్డు భద్రతపై చెప్పాల్సిన అవసరం ఉందని అవగాహన కల్పించారు. విద్యార్థులు రోడ్‌క్రాస్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వాహనం నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్ పత్రాలు, లైసెన్సు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు మానసిక, శారీరక ఏకాగ్రత ఎంతో అవసరమన్నారు. ఇతర ఆలోచనలతో, అతివేగంతో వాహనాలు నడపరాదని సూచించారు.

రూ.50కోట్లు మట్టిపాలేనా..?

వేంపల్లె మండలంలోని మారుమూల గ్రామమైన గిడ్డంగివారిపల్లె సమీపంలో రూ.200 కోట్లతో నిర్మించతలపెట్టిన రిజర్వాయర్ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. సుమారు 40శాతం మేర పనులు జరిగాయి. రూ.80 కోట్లు ఖర్చు చేశారు. ఆ పనుల్లో కోట్లాది రూపాయల అవినీతి జరిగిందని ప్రచారం సాగుతోంది. పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి అప్పట్లో మాట్లాడుతూ.. రూ.50కోట్లకు పైగా అవినీతి జరిగింది. అవినీతికి పాల్పడ్డ ఇంజనీర్లందరినీ ఇంటికి పంపిస్తాం, అవినీతి డబ్బు కక్కిస్తామని విలేకరుల ఎదుట చెప్పారు. ఎన్నికల ముందు పనులు ఆగిపోయాయి. వైసీపీ ప్రభుత్వం పోయి కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఎనిమిది నెలలు దాటింది. అయినా ఆ రిజర్వాయర్ పనులు మొదలు కాలేదు. అవినీతి జరిగిందంటున్న రూ.50 కోట్ల గురించి విచారణా చేపట్టలేదు.

- రూ.200 కోట్లతో గిడ్డంగివారిపల్లె రిజర్వాయర్ నిర్మాణం
- రూ.80 కోట్ల మేర పనులు
- ఇందులో రూ.50కోట్ల అవినీతి అంటూ నాడు ఆరోపణలు
- ఆగిన పనులు..
- కూటమి కొలువుదీరి ఎనిమిది నెలలైనా మొదలు కాని విచారణ


గిడ్డంగివారిపల్లె రిజర్వాయర్ నిర్మాణం కోసం సమీపంలోనే మట్టి తవ్వడంతో ఏర్పడ్డ గుంతలు

కడప, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): వేంపల్లె మండలంలో మారుమూల అటవీ సమీపంలో గిడ్డంగివారిపల్లె ఉంది. ఆ గ్రామం చుట్టుపక్కల వేంపల్లె మండలంలోని టి.వెలమవారిపల్లె, బక్కన్నగారిపల్లె, తాళ్లపల్లె గ్రామాలతో పాటు వేముల మండలంలోని భూమయ్యగారిపల్లె, వేల్పుల, కోట, చుట్టుపక్కల యురేనియం ప్రభావిత గ్రామాలు ఉన్నాయి. యురేనియం కర్మాగారం ఏర్పాటైనప్పటి నుంచి ఆ ప్రాంతంలో భూగర్భజలాలు కలుషితమవుతున్నాయి. పంటలు ఎండిపోతున్నాయి. తాగునీరు సక్రమంగా లేదు అనే ఫిర్యాదులు వచ్చేవి. దీంతో స్వచ్ఛమైన నీరు అందించాలన్న ఉద్దేశంతో గత వైసీపీ ప్రభుత్వం మంజూరు చేసిన ఈ రిజర్వాయర్‌కు రూ.200కోట్లకు పైగా నిధులు కేటాయించారు. ఈ రిజర్వాయర్ పూర్తయితే 1.2 టీఎంసీల నీరు నిల్వ ఉండనుంది. సుమారు 40శాతం పనులు జరిగాయి. 50అడుగుల మేర మట్టికట్ట నిర్మించారు. ఎన్నికలు జరిగే సమయానికి సుమారు రూ.80కోట్ల పనులు జరిగాయి. వీటికి సంబంధించి రూ.40కోట్ల బిల్లులు రాగా ఇంకా రూ.40కోట్ల మేర రావాల్సి ఉంది. కొంతవరకు నిర్మించిన కట్ట తర్వాత అటవీభూమిలో కొంత నిర్మాణం చేయాల్సి ఉండగా అక్కడ అనుమతులు లేక పనులు కొంత జాప్యం అయ్యాయి. ఈలోగా ఎన్నికలు రావడం, కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో గిడ్డంగివారిపల్లె రిజర్వాయర్ పనులు పూర్తిగా నిలిపివేశారు.

రైతులకు పరిహారం అందలేదు

రిజర్వాయర్ ముంపులో పలువురు రైతుల భూములు ఉన్నాయి. ఎన్నో ఏళ్లగా వీటిని సాగు చేసుకుంటున్నారు. అయితే వారి ఆధీనంలో ఉన్న భూములకు పట్టాలు లేవు. పట్టాలు లేని కారణంగా రైతులకు పరిహారం ఇవ్వలేదు. అలా సుమారు 15 నుంచి 20మంది రైతులు 50ఎకరాలు పోగొట్టుకుని పరిహారం రాక లబోదిబోమంటున్నారు. పరిహారం వచ్చిన రైతులు కూడా అసంతృప్తితోనే ఉన్నారు. తమకు తక్కువ పరిహారం ఇచ్చారని వాపోతున్నారు.

అవినీతి కథ ఏమైనట్లు

గిడ్డంగివారిపల్లె రిజర్వాయర్ నిర్మాణంలో పెద్దఎత్తున అవినీతి జరిగిందని, కోట్లాది రూపాయలు వైసీపీ నాయకులు దోపిడీ చేశారంటూ అప్పట్లో దుమారం రేగింది. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందు పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి పలుమార్లు గిడ్డంగివారిపల్లె రిజర్వాయర్ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ బహిరంగంగా మాట్లాడారు. అక్కడ రిజర్వాయర్ నిర్మాణంలో మట్టిని దూరప్రాంతం నుంచి తేవాల్సి ఉండగా గిడ్డంగివారిపల్లెలోనే అటవీభూముల్లోను, ప్రభుత్వ భూముల్లో ఉన్న మట్టిని కట్టకు వేశారని.. ఇసుకను కొండాపురం నుంచి తేవాల్సి ఉండగా వేంపల్లె పాపాఘ్ని నుంచి తీసుకెళ్లారని, ఈ రకంగా సుమారు రూ.50కోట్లకు పైగా అవినీతి జరిగిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే అవినీతికి సహకరించిన ఇంజనీర్లను ఇంటికి పంపిస్తాం, అవినీతి సొమ్మును కక్కిస్తామని బీటెక్ రవి పలుమార్లు చెప్పారు. వైసీపీ ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఎనిమిది నెలలు పూర్తయింది. కానీ ఆ గిడ్డంగివారిపల్లె రిజర్వాయర్ నిర్మాణంలో అవినీతి జరిగిందా లేదా అనే దానిపై ఇప్పటికీ అతీగతీ లేదన్న విమర్శలు వస్తున్నాయి. ఇక ప్రజలకు, రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండనున్న ఈ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేస్తారా లేదా అని ఇక్కడి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ రిజర్వాయర్ నిర్మాణంలో చోటుచేసుకున్న అవినీతిని వెలికి తీయడంతో పాటు.. రిజర్వాయర్‌ను నిర్మించి తమకు అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.


వేంపల్లె మండలం గిడ్డంగివారిపల్లె చెరువు వద్ద నిర్మాణ దశలో ఆగిపోయిన రిజర్వాయర్

జూదం.. @పులివెందుల



పేకాట శిబిరాలు నిర్వహించే కనంపల్లె సమీపంలోని ఓ ప్రాంతం

- రోజు రూ.లక్షల్లో పందెం
- పేద మధ్య తరగతి వారిపై వల
- రెండంచెల భద్రతలో జూదం
- పల్లెల్లోనూ మాయదారి మట్కా
- వైసీపీ హయాం నుంచి కొనసాగింపు

ఇద్దరు ముఖ్యమంత్రులను అందించిన పులివెందుల జూదానికి అడ్డాగా మారిపోయింది. రెండంచెల భద్రతలో యథేచ్ఛగా సాగుతోంది. అటు పట్టణంలో, ఇటు గ్రామాల్లోనూ మాయదారి మట్కా జూదం చొచ్చుకుని పోతున్నాయి. ముఖ్యంగా వైసీపీ హయాం నుంచీ పేకాట, మట్కాకు కేరాఫ్‌గా పులివెందుల మారిందనడంలో సందేహం లేదు. పులివెందుల ప్రాంత శివారులో జరుగుతున్న పేకాట స్థావరాలకు అనంతపురం జిల్లా నుంచి భారీ సంఖ్యలో వచ్చి జూదం ఆడి జేబులు ఖాళీ చేసుకుని వెళుతున్నారు. పేకాట, మట్కా నిర్వహిస్తున్న వారు లక్షలు వెనకేసుకుంటున్నారు.

పులివెందుల టౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పులివెందులలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట పడడంలేదు. వైసీపీ పాలనలో పేకాట, మట్కా, జూదం మూడు పువ్వులు ఆరుకాయలుగా నడిచాయి. ముఖ్యంగా పులివెందులలో వెలమవారిపల్లె, వెంకటాపురం, ఎర్రిపల్లె, కనంపల్లె, తాటివనం, నల్లపురెడ్డిపల్లె పొలాల్లో పేకాట కేంద్రాలు వెలుస్తున్నాయి. వైసీపీ, టీడీపీకి చెందిన కొందరు చోటా నేతలు పోటాపోటీగా పేకాట స్థావరాలు సాగిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పక్క జిల్లాల నుంచి వచ్చి పేకాట ఆడేవారికి ఇక్కడే కొందరు నగదు అప్పుగా ఇచ్చి అక్కడే అధిక వడ్డీలు వసూలు చేసుకుంటున్నారు. సరిహద్దు గ్రామాలైన కనంపల్లె, ఎర్రగుడి గ్రామాల్లో ఎత్తైన కొండలు, తోటలు ఉన్నాయి. వీటిని పేకాటరాయుళ్లు తమ స్థావరాలుగా మార్చుకున్నారు. రోజుకొక స్థావరంలో పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. దీని కోసం ప్రైవేటు వ్యక్తులతో రెండంచెల భద్రత ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసింది. పేకాట శిబిరానికి వచ్చేవారి వాహనాలను రెండు కి.మీ దూరంలోనే వీరు నిలిపేస్తారు. అక్కడి నుంచి తమ వాహనాల్లో మాత్రమే పేకాట రాయుళ్లను శిబిరానికి తీసుకెళ్తారు. అనంతపురం, తాడిపత్రి, ముదిగుబ్బ, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు నుంచి అధికంగా పేకాటరాయుళ్లు వస్తున్నట్లు సమాచారం. ఈ శిబిరాల విషయం పులివెందుల పోలీసులకు తెలిసినా దాడులు చేయడం లేదన్న విమర్శలున్నాయి. దాడులు చేసినా కొండంత దొరికితే గోరంత చూపుతున్నారు.

యథేచ్ఛగా మట్కా..

నల్లపురెడ్డిపల్లె, ఎర్రిపల్లె, నగిరిగుట్ట, కనుంపల్లె, అచ్చివెల్లి, ఎర్రిపల్లె, చిన్నరంగాపురం గ్రామాల్లో మట్కా ఎక్కువగా నడుస్తోంది. చిన్నపాటి బుకింగ్‌ల మొదలు వెయ్యి రూపాయల నుంచి పది వేల రూపాయల వరకు వసూలు చేస్తుంటారు. అలా సేకరించిన మొత్తాన్ని కీలక వ్యక్తికి అప్పగిస్తారు. అర్ధ రాత్రి ఫలితాలు వస్తాయి. ఎవరికైనా డబ్బు వస్తే ఆ ప్రాంతంలోని బీటర్ల ద్వారా డబ్బు పంపిణీ చేస్తారు. ఎక్కువ మొత్తంలో అయితే రెండురోజుల సమయం పడుతుంది. పోలీసులు ఎక్కువగా చిన్నపాటి బీటర్లనే అరెస్టు చేస్తుంటారు. ప్రస్తుతం పులివెందుల నుంచి గుత్తి, గుంతకల్లు వరకు బీటర్లు వాహనాల్లో ప్రయాణం సాగిస్తూ సెల్‌ఫోన్ ద్వారా మట్కా నిర్వహిస్తున్నట్లు సమాచారం. పేద, మధ్యతరగతి వారే లక్ష్యంగా ఇక్కడ మట్కా సాగుతోంది. దీని ఉచ్చులో చిక్కుకుని కష్టార్జితాన్ని పోగొట్టుకుంటున్నారు. దీంతో కుటుంబాలు గుల్ల అవుతున్నాయి. తొలుత టీస్టాల్, బస్టాండు, హోటళ్ల వద్ద జరిగేది ఇప్పుడు అన్ని ప్రాంతాలకు విస్తరించింది.

టోకెన్ తీసుకుంటేనే ఎంట్రీ

అక్రమ సంపాదనకు అలవాటుపడ్డ కొందరు రహస్య ప్రాంతాల్లో స్థావరాలు ఏర్పాటు చేసుకుని జూదం ఆడిస్తున్నారు. పేకాట శిబిరాలకు ఇతర జిల్లాలకు చెందిన కొందరు వస్తున్నట్లు సమాచారం. పోలీసులు దాడి చేస్తే వారికి నగదు పట్టుబడకుండా నిర్వాహకులు పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. దీని కోసం టోకెన్ల ద్వారా లావాదేవీలు నిర్వహిస్తున్నారు. పేకాటకు వచ్చేవారు రూ.2వేలు చెల్లించి ఎంట్రీ టోకన్ తీసుకోవాలి. తరువాత రూ.5వేల నుంచి లక్ష విలువైన టోకన్లు తీసుకోవాలి. ఆట గెలిచిన వ్యక్తులు చివరలో సెక్యూరిటీకి ఆ టోకను ఇస్తే అందుకు తగ్గ నగదు వారికి అందించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. ఎవరి వద్ద అయినా డబ్బు లేకపోతే వారితో ప్రామిసరి నోట్లపై సంతకాలు పెట్టించుకుని నిర్వాహకులే అధిక వడ్డీకి డబ్బు ఇస్తున్నట్లు సమాచారం. రోజూ 20 నుంచి 40 మంది వరకు పేకాట శిబిరాలకు వస్తున్నట్లు తెలిసింది. వీరికి మధ్యాహ్నా భోజనం బిర్యానీ, సాయంత్రం టీ, బిస్కట్ సమోసా కూడా నిర్వాహకులు అందిస్తున్నారు. పులివెందుల పోలీసులకు అనుమానం రాకుండా పేకాటరాయుళ్లు రోజుకొక వాహనంలో వస్తున్నట్లు తెలిసింది.

కఠిన చర్యలు తీసుకుంటాం



మట్కా నిర్వహణపై కఠినంగా వ్యవహరిస్తాం. మట్కా, ఇతర జూద కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. గతంలో మట్కా నిర్వహించిన ప్రాంతాలపై దాడులు చేసి అరెస్టులు చేశాం. ఇంకా మట్కా సెల్‌ఫోన్ల ద్వారా నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడైనా మట్కా, జూదం నిర్వహిస్తున్నట్టు సమాచారం ఇస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం.

- అర్బన్ సీఐ, నరసింహులు, పులివెందుల

యుద్ధ ప్రాతిపదికన హంద్రీ-నీవా లైనింగ్ పనులు

- పీటీఎం, బి.కొత్తకోట మండలాల్లో కాలువ లైనింగ్ పనులకు శ్రీకారం
- రూ.90 కోట్లతో పనులు ... జూన్, జూలైకల్లా కాలువల్లో నీరు పారించాలని...



పీటీఎం సమీపంలో యుద్ధప్రాతిపదికన జరుగుతున్న హంద్రీ-నీవా కాలువ లైనింగ్ పనులు

పెద్దతిప్పసముద్రం ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : గత వైసీపీ పాలనలో నిర్లక్ష్యానికి గురైన హంద్రీ-నీవా కాలువ పనులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వేగంగా యుద్ధప్రాతిపదికన ముందుకు సాగుతున్నాయి. గత ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెండింగ్‌లో ఉన్న హంద్రీ-నీవా కాలువ పనులు పూర్తి చేసి కరువు ప్రాంతాలైన రాయలసీమ జిల్లాలకు సాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. ఆ మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో హంద్రీ-నీవా ప్రధాన కాలువ లైనింగ్ పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే హంద్రీ-నీవా పుంగనూరు బ్రాంచి కెనాల్‌కు రూ. 473 కోట్లతో లైనింగ్ పనులకు నాగార్జున కన్‌స్ట్రక్షన్ (ఎన్.సి.సి) వారు శ్రీకారం చుట్టారు దీంతో లైనింగ్ పనులు మండలంలోని పెద్దతిప్పసముద్రం, బి.కొత్తకోట మండలాల్లో యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. అనంత జిల్లా సరిహద్దు అయిన గుడ్డంపల్లె నుంచి పెద్దతిప్పసముద్రం మండలంలోని కొత్తపల్లె సమీపంలో గల పంప్ హౌస్ నుంచి బి.కొత్తకోట మండలంలోని గట్టు సమీపంలోని తరిగోడు వద్ద గల పంప్ హౌస్ వరకు రూ. 90 కోట్ల వ్యయంతో పనులు జరుగుతున్నాయి. పెద్దతిప్పసముద్రం మండలంలోని సొన్నువారిపల్లె క్రాస్, బి.కొత్తకోట మండలం శెట్టిపల్లె వద్ద, బీసీ కాలనీ సమీపంలోని కానుగులకుంట , బి.కొత్తకోట మదనపల్లె ప్రధాన రహదారి, అక్కడి నుంచి గట్టు సమీపంలోని తరిగోడు వద్ద గల ఎత్తిపోతల వరకు ఈ లైనింగ్ పనులు వేగవం తంగా జరుగుతున్నాయి. గుత్తేదారులు ఈ లైనింగ్ పనులను మే నెలాఖారుకు పూర్తి చేసి జూన్ లేదా జూలై నెలాఖరులోగా హంద్రీ-నీవా కాలువల ద్వారా నీటిని విడుదల చేసేందుకు కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు హంద్రీ-నీవా కాలువ ఎస్ఈ రాజగోపాల్ తెలిపారు.

సోలార్ రూఫ్‌టాప్‌లకు రూ.5.72 లక్షల విరాళం

- అర్చన విద్యాసంస్థల దాతృత్వం అభినందనీయం
- కలెక్టర్ చామకూరి శ్రీధర్



కలెక్టర్‌కు చెక్కు అందజేస్తున్న మదన్‌మోహన్‌రెడ్డి

రాయచోటి (కలెక్టరేట్), ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): నిరుపేదల ఇంటి గృహాలపై సూర్యఘర్ పథకం కింద విద్యుత్ సౌకర్యం కల్పించడానికి సామాజిక బాధ్యత కింద సోలార్ రూఫ్ టాప్ ప్యానెళ్ల ఏర్పాటు నిమిత్తం అర్చన విద్యాసంస్థల యాజమాన్యం ముందుకు రావడం అభినందనీయమని కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో రాయచోటి అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్ మదన్‌మోహన్‌రెడ్డి రూ.5,72,512 విలువ గల చెక్కును కలెక్టర్‌కు అందజేశారు. ఈనెల 1వతేదీ సంబేపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటించిన నేపథ్యంలో నలుగురు పేదల ఇళ్లపై ఏర్పాటు చేసిన 2 కిలోవాట్ సామర్థ్యం గల సోలార్ రూఫ్ టాప్ ప్యానెళ్లను ముఖ్యమంత్రి ప్రారంభించారు. సామాజిక బాధ్యత కింద ఆ సోలార్ రూఫ్‌టాప్ ప్యానెళ్ల ఖర్చును భరించేందుకు అదేరోజు అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్ ముందుకు వచ్చారు. ఈ మేరకు శనివారం అందుకు సంబంధించిన చెక్కును కలెక్టర్‌కు అందజేశారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్‌ను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో అర్చన విద్యాసంస్థల ప్రతినిధి భరత్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలో ఘరానా మోసం..

- ఖాతాదారుల బంగారాన్ని తారుమారు చేసి డబ్బు తీసుకున్న సిబ్బంది
- రుణం చెల్లించినా బంగారం ఇవ్వడానికి మీనమేషాలు
- కార్యాలయానికి తాళం వేసిన బాధిత కస్టమర్లు
- పోలీసుల జోక్యంతో తాత్కాలిక బ్రేక్



ప్రైవేట్ ఫైనాన్స్ కార్యాలయానికి తాళాలు వేసిన బాధితులు



కార్యాలయం లోపల తనిఖీలు చేస్తున్న సంస్థ ప్రతినిధులు

బి.కొత్తకోట, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): క్షణాల్లో గోల్డ్ లోన్ పొందండి...గ్రాము బంగారానికి అధిక శాతం నగదు తీసుకోండి.. అని ఊదరగొట్టే ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలలో బంగారు రుణాలు తీసుకోవచ్చా? అక్కడ మన నగలు భద్రమేనా? అంటే భద్రం కాదనే అనాల్సివ స్తోంది. తాజాగా బి.కొత్తకోటలో ఇలాంటి ఫైనాన్స్‌సంస్థ సిబ్బంది చేసిన నిర్వాకం ఆ సంస్థకు మచ్చ తెచ్చింది. బి.కొత్తకోట పట్టణంలోని రంగసముద్రం రోడ్డులో నున్న ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ ఘరానా మోసం వెలుగుచూసింది. ఈ ఫైనాన్స్‌లో ఏదో గూడుపుఠాణి జరుగుతున్నట్లు నాలుగైదు రోజులుగా లీకులు వచ్చినప్పటికీ, అలాంటిదేమీ లేదని బంగారు రుణాలలో ఎటువంటి పొరబాటు లేదని సిబ్బంది బుకాయిస్తూ వచ్చారు. ఆ ఫైనాన్స్‌లో బంగారు కుదువపెట్టి రుణాలు తీసుకున్న వారిలో అనుమానాలు, అభద్రతాభావం ఎక్కువ అవడంతో శనివారం పలువురు కస్టమర్లు అక్కడికి చేరుకొని తమ బంగారునగలపై ఆరా తీశారు. రుణం తీసుకున్న సొమ్ము తిరిగి చెల్లించినప్పటికీ నగలు ఇవ్వడానికి ఫైనాన్స్ సిబ్బంది కథలు చెపుతుండటంతో వారి అనుమానాలు మరింత బలపడ్డాయి. దీంతో వారు సిబ్బందితో గొడవకు దిగారు. తమ బంగారునగలు ఇప్పుడే ఇవ్వాలని నిలదీశారు. ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో సిబ్బందితో తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. సహనం కోల్పోయిన కొందరు కస్టమర్లు ఫైనాన్స్ కార్యాలయ గేట్లు మూసి తాళాలు వేశారు. సిబ్బంది బయటకు రాకుండా అడ్డుకున్నారు. ఈ బ్రాంచిలో జరిగినట్లు భావిస్తున్న అక్రమాలపై ఆ సంస్థ ఆడిట్ బృందం నాలుగురోజులుగా విచారణ చేపట్టినా వ్యవహారం ఇంకా కొలిక్కి రాలేదు. ఈ బ్రాంచిలో పనిచేస్తున్న మేనేజర్ తో పాటు మరోఇద్దరు సిబ్బంది కుమ్మక్కై కస్టమర్లు బంగారునగల పై తీసుకున్న రుణమొత్తాన్ని చెల్లించినా దానిని వారి గోల్డ్‌లోన్‌కు జమచేయకుండా, మ్యాన్యువల్ రసీదులిచ్చి ఆ నగదును తమ సొంత అవసరాలకు వా డుకున్నారని, నగలపై కస్టమర్ తీసుకున్న మొత్తానికి అదనంగా మరికొంత వారు తీసుకోవటం, కొన్ని నగ లు లేకుండా చేయడం లాంటి అక్రమాలకు పాల్పడినట్లు విచారణలో తేలినట్లు సమాచారం. ఇలాంటి అక్రమాలతో రూ.50లక్షల దాకా పక్కదారి పట్టినట్లు తెలుస్తోంది. ఫైనాన్స్ బ్రాంచి కార్యాలయానికి తాళాలు వేసినట్లు సమాచారం రావడంతో సీఐ జీవన్‌గంగానాథ్‌బాబు తమసిబ్బందిని పంపి బాధితులతో మాట్లాడించారు. రెండు మూడు రోజులులలో నిందితులుగా భావిస్తున్న వారిని రప్పించి, ఖాతాదారులకు న్యాయం చేస్తామని ఫైనాన్స్ సిబ్బంది హామీ ఇవ్వడంతో బాధితులు తాత్కాలికంగా శాంతించారు.

మా నగలపై అధికంగా తీసుకున్నారు..



మా చెల్లెలు పేరున ఒక నెక్లెస్ పెట్టి రూ.1,60,000 అప్పు తీసుకున్నాం. దాని మీద ఈ బి.కొత్తకోట బ్రాంచి వాళ్లు మాకు తెలీకుండా రూ.15,000 అదనంగా తీసుకున్నారు. అది కూడా కలిపి మేమే కట్టేస్తాం. మా నక్లీస్ మాకివ్వండి అంటుంటే ఇవ్వడం లేదు. ఎవరో ఇమ్రాన్ రావాలంట. అంతవరకు ఇచ్చేది కుదరదు అంటున్నారు. అది ఉందో అమ్మేశారో తెలియడం లేదు.

- చలపతి, బి.కొత్తకోట.

మా సొమ్ము ఇవ్వనందుకు తాళాలు వేశాం...



ఈ ఫైనాన్స్ బ్యాంకులో సొమ్ములు పెట్టి రూ.1,00,000 అప్పు తీసుకున్నాం. రూ.78,000 కట్టేసినాము. ఇంకా రూ.22వేలు కట్టాలి. వడ్డీతో కలిపి కట్టేస్తాము మా సొమ్ములు ఇవ్వండి అని వారం నుంచి తిరుగుతున్నాను. ఇప్పుడే ఇచ్చేకి కుదరదు అంటున్నారు. మేము ఎవరిని అడిగేది. గట్టిగా అడిగితే బయటికి పొమ్మంటున్నారు. మాకు న్యాయం చేయాలి.

- నారాయణ, బాధితుడు

రేషన్ బియ్యం స్వాధీనం



ఎన్‌ఫోర్స్‌మెంట్‌శాఖ స్వాధీనం చేసుకున్న బియ్యం

సిద్దవటం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా నిలువ చేసిన రేషన్ బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి బాల గంగాధర్ రెడ్డి తెలిపారు. మూలపల్లె గ్రామం బత్తల చిన్నక్కకు చెందిన మామిడితోటలోని ఓ గదిలో రేషన్ బియ్యం నిల్వ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ ఎస్పీ జి.శ్రీనివాసరావుకు సమాచారం అందడంతో శుక్రవారం దాడులు నిర్వహించి 483 బస్తాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. పంచనామా నిర్వహించిన అనంతరం శనివారం ఒంటిమిట్ట పౌరసరఫరాల గోదాముకు తరలించామని తెలిపారు. జంగాలపల్లె గ్రామ పంచాయతీ కమ్మపాళెం గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని, పట్టుబడ్డ రేషన్ బియ్యం విలువ రూ. 8,76,160 ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దారు సౌజన్య వీఆర్వో గౌస్ తదితరులు పాల్గొన్నారు.

కోడి పందెం కేంద్రంపై దాడులు

సిద్దవటం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వంతాటిపల్లె గ్రామ సమీపంలోని ముళ్లపొదల్లో కోళ్ల పందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో శనివారం దాడులు నిర్వహించినట్లు ఒంటిమిట్ట సీఐ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆరుగురిని అదుపులోకి తీసుకుని, 2960 రూపాయలు , ఒక కోడి, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి ఎస్ఐ శివప్రసాద్, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

డెకరేషన్ చామంతి పూల తోటలు లాభదాయకమే..

కరువు గడ్డపై ఆదాయపు పంట



కలిచెర్ల సమీపంలో డెకరేషన్ చామంతి పూల తోట



పెద్దమండ్యం,ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి) రాయలసీమ జిల్లాలలో డెకరేషన్ చామంతి పూల తోటల సాగు లాభదాయకంగా మారింది. గతంలో ఉత్తర భారతదేశంతో పాటు నగర ప్రాంతాలలో డెకరేషన్ పూల తోటలు సాగులో ఉండేవి. కానీ మూడు నెలల క్రితం సెట్‌ఎల్లో రకం చామంతీ పూల తోటను మన ప్రాంతంలో కూడా సాగు చేయడం విశేషం. ఈ పంట సాగుకు మొగ్గు చూపిన రైతన్నలు లాభాలు గడియిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. పెద్దమండ్యం మండలం కలిచెర్లకు చెందిన రైతు షేక్ అజంతుల్లా కుమారుడు అబ్దుల్లా అగ్రికల్చరల్ ఉదోగ్యం వదిలి వ్యవసాయం వైపు మొగ్గు చూపాడు. తనకు ఉన్న 6 ఎకరాలలో డెకరేషన్ చామంతీ పూల తోట సాగుకు శ్రీకారం చుట్టాడు. ఒక ఎకరం డెకరేషన్ చామంతి పూలమొక్కల సాగుకు రూ.3లక్షల పెట్టుబడితో 10 వేల మొక్కలు నాటారు. ఈ పూల తోట మొక్కలు ఎదుగుదల, పంట మంచి దిగుబడి కోసం ప్రారంభ దశలో 30 రోజులు సస్యరక్షణ పద్ధతులు అవలంభించారు. దీంతో పూలతోట పెరుగుదల, నాణ్యమైన పూలు మంచి దిగుబడులు సాధించినట్లు తెలిపారు. దేశంలోని కలకత్తా సిటీ నుంచి ఈ చామంతీ పూల మొక్కలు దిగుమతి చేసుకున్నారు. సాగులో మెలికలు అవలంబిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. వాటి మార్కెట్ చెన్నై , బెంగుళూరు, ముంబై, ఢిల్లీ నగరాల్లో ఈ పూలకు డిమాండ్ ఉంది. చామంతీ పూల తోటలు సాగుకు తోటి రైతులకు సలహాలను అందిస్తూ అబ్దుల్లా ఆదర్శంగా నిలిచారు.

డెకరేషన్ చామంతి పూలకు నగర ప్రాంతాల్లో డిమాండ్



నెట్‌ఎల్లో రకం డెకరేషన్ పూలకు చెన్నై, ఢిల్లీ, కలకత్తా వంటి నగర ప్రాంతంలో మంచి డిమాండ్ ఉంది. ఈ చామంతీ పూలు నాణ్యత బట్టి మార్కెట్ కిలో ధర రూ. 100 నుంచి రూ 150 పలుకుతోందన్నారు. ప్రస్తుతం పెళ్లిలకు, మహాశివ రాత్రి ఉత్సవాలకు నగర ప్రాంతంలో ఎక్కువ ఆసక్తి కనబరుస్తారు. . ఈ రకం చామంతీ పూలు తోటలు సాగు చేసుకోవడానికి మన రైతులు దృష్టి సారిస్తే లాభాలు పొందవచ్చును. త్వరలో చామంతీ పూలు కోతలు ప్రారంభిస్తాం.

-షేక్ అబ్దుల్లా, రైతు, కలిచెర్ల, పెద్దమండ్యం మండలం

'చిన్నపోతుల' నీటినిల్వ కల

వృథాగా పోతున్న 200 క్యూసెక్కుల వర్షం నీరు

ప్రాజెక్టు తయారైతే 200 క్యూసెక్కుల నీరు నిల్వ

ప్రస్తుతం 50 ఎకరాలకే అందుతున్న నీరు

కూలిన కుడి, ఎడమ కాల్వలు

అధ్వానంగా కల్వర్టులు

ప్రాజెక్టుకు మోక్షం వచ్చేనా?


ప్రాజెక్టులో నిలిచివున్న కొద్దిపాటినీరు

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కరువు సీమలో నీటిని నిల్వ చేసి సుమారు 1000 ఎకరాల ఆయకట్టు భూములకు నీరందించే లక్ష్యంతో 8 గ్రామాల నడుమ 1990లో అప్పటి టీడీపీ ప్రభుత్వం చిన్నపోతుల పల్లె వద్ద 'చిన్నపోతుల' ప్రాజెక్టు నిర్మించారు. కాగా ఈ ప్రాజెక్టుకు శేషాచలం అడవుల నుంచి వృథాగా పోతున్న వర్షం నీరు సుమారు 200 క్యూసెక్కులు వచ్చి చేరుతుంది. అంతేకాకుండా మరో 200 క్యూసెక్కులు నీటిని నిల్వ ఉంచుకునే అవకాశం ఉంది. అయితే కుడి, ఎడమ కాల్వలు తెగిపోవడం, కల్వర్టులు కొట్టుకుపోవడంతో శేషాచల అడవుల నుంచి వచ్చిన వర్షంనీరు వృథాగా పోతోంది. దాదాపు 20 ఏళ్లుగా శిథిలావస్థకు చేరుకున్న ప్రాజెక్టుతో శేషాచల అడవుల నుంచి వచ్చే 200 క్యూసెక్కుల వర్షపు నీరు వృథాగా పోతోంది. దీంతో పచ్చని పంటలతో అలరారుతున్న చిన్నపోతులపల్లె, బీఎర్రగుడి, చంచర్ల పల్లె, మామిడిగారిపల్లె, పాళెంగొల్లపల్లె, బుర్జు పల్లె, నల్లగుట్టపల్లె, దప్పేలపల్లె, గ్రామాల పొలాలు బీడుబారిపోయాయి. నీటి నిల్వ చేసి కరువు గ్రామాలను సస్యశ్యామలం చేద్దామనుకున్న లక్ష్యం నీరుగారింది. ఫలితంగా నీటి నిల్వ కలగానే మిగిలింది. వివరాల్లోకెళితే...

లక్కిరెడ్డిపల్లె మండలంలో వర్షం వస్తే పంటలు పండాలి, లేదంటే కరువే. చిన్నపోతుల పల్లె, నడింపల్లె, ఎగువపల్లె గ్రామాల నడుమ ఓ పెద్ద ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. దీంతో రైతుల నుంచి 200 ఎకరాల భూమిని, 200 ఎకరాల ప్రభుత్వ భూమిని తీసుకుని ప్రాజెక్టు ఏర్పాటు చేశారు. ఇక్కడికి సమీపంలోని శేషాచల అడవుల్లో కురిసిన వర్షం నీటిని ఒడిసి పట్టుకుని ప్రాజెక్టులో నిల్వ చేయాలన్నదే అప్పటి టీడీపీ ప్రభుత్వం లక్ష్యం. దీంతో చిన్నపోతులపల్లె, బీఎర్రగుడి, చంచర్లపల్లె, మామిడిగారిపల్లె, పాళెంగొల్లపల్లె, బుర్జుపల్లె, నల్లగుట్టపల్లె, దప్పేలపల్లె, గ్రామాలు పచ్చని పంటలతో కళకళలాడతాయి. అంతేకాకుండా ఈ ప్రాజెక్టు నిండితే రామరాజువంక ద్వారా దిన్నెపాడు, పర్వత రెడ్డిగారి పల్లె, బెస్తపల్లె, రామాపురం మండలంలోని కల్పనాయుని చెరువులకు నీరుందుతుంది. కుడికాల్వ ద్వారా చిన్నపోతులపల్లె, పాళెంగొల్లపల్లె, బీ.ఎర్రగుడి, కోనంపేట వరకు, ఎడమ కాల్వ ద్వారా మామిడి గారిపల్లె, బుర్జుపల్లె, హరిజన వాడ, చంచర్ల పల్లె నల్లగుట్టపల్లె గ్రామాల వరకు నీరు పారుతుంది. ఫలితంగా కుడి, ఎడమ కాల్వల ద్వారా సుమారు వెయ్యి ఎకరాల్లో పంటలు సాగవుతాయి. లక్కిరెడ్డిపల్లె మండలానికి వెన్నెముక లాంటి చిన్నపోతుల ప్రాజెక్టు శిథిలావస్థకు చేరుకుంది. దీంతో శేషాచల అడవుల్లో కురిసిన వర్షం నీరు ఈ ప్రాజెక్టు చేరుకుని పారుతుండడంతో నీటి ఒరవడికి కుడి, ఎడమ కాల్వలు తెగిపోయాయి. కల్వర్టులు కొట్టుకుపోయాయి. దీంతో వర్షం నీరు వృథాగాపోతోంది. ఈ ప్రాజెక్టు నీరు రామరాజు వంకకు వదిలితే దిన్నెపాడు పెద్దచెరువుకు వెళుతుంది. వర్షాకాలంలో ఈ ప్రాంతంలో వరి, వేరు శనగ పంటలు సాగు చేస్తారు. ప్రభుత్వాలు మారినప్పడల్లా ఈ ప్రాజెక్టు ఆయకట్టు రైతులు అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితంలేదని ఆయకట్టుదారులు, మలినాయుడు, వెంకటరమణ, మల్లికార్జున, రామాంజనేయులు, బాగ్యమ్మ వాపోతున్నారు. ఈ ప్రాజెక్టుకు భూములు కోల్పోయిన రైతులకు ఇంతవరకూ పరిహారం కూడా ఇవ్వలేదని మల్లికార్జున నాయుడు, శివమలినాయుడు, దేరంగుల వెంకటరమణ వివరించారు. వర్షాలు బాగా కురిసి ప్రాజెక్టుకు నీరు చేరుకున్నా నీరంతా వృథాగా పోయి రామా రాజువంక ద్వారా రామాపురం మండలం గంగనేరులో చేరుతుందని రైతులు తెలిపారు. చిన్నపోతుల ప్రాజెక్టుకు చక్రాయపేట మండలంలోని కాలేటి వాగు నుంచి 400 క్యూసెక్కుల నీటిని చంచర్లపల్లె వద్ద నున్న మొలకల చెరువు నుంచి పైపులైను ద్వారా చిన్నపోతుల ప్రాజెక్టుకు అందిస్తామని వైసీపీ ప్రభుత్వం 2022లో ప్రణాళికలు తయారు చేసినా అవి నీటిమీద రాతలయ్యాయి. ఉన్న నీటినే నిలబెట్టుకోలేక పోతుంటే కాలేటివాగు నీటిని ఎలా నిలుపుతారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రాజెక్టు నిండితే 200 క్యూసెక్కుల నీరు ఉంటుంది. కూటమి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుని చిన్నపోతుల ప్రాజెక్టుకు మరమతులు చేస్తే మండలంలో అర్ధం గ్రామాలు సస్యశ్యామలమైతాయని ఆయకట్టు రైతులు అధికారులను కోరుతున్నారు.


తెగిపోయిన కల్వర్టు


శిథిలావస్థలో ప్రాజెక్టు తూము




మరమ్మతులకు నోచుకోని కుడికాల్వ

ప్రాజెక్టు పూర్తి చేస్తే వలస పోము



1990లో అప్పటి టీడీపీ ప్రభుత్వం చిన్నపోతుల ప్రాజెక్టును ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ప్రాజెక్టు శిథిలావస్థకు చేరుకుంది. నీరుంతా వృథాగా పోతున్నాయి. ఎవరూ పట్టించుకోవడం లేదు. వెయ్యి ఎకరాల సాగునీరు వచ్చినా వచ్చినట్టే పోతోంది. కేవలం 50 ఎకరాలకు మాత్రమే నీరు అందుతున్నాయి

- వేణుగోపాల్, చిన్నపోతుల ప్రాజెక్టు చైర్మన్ చిన్నపోతులపల్లె

కలెక్టర్లు ఎందరు వచ్చినా...



2006 నుంచి ఎందరో కలెక్టర్లు వచ్చి చూస్తున్నారే తప్ప పనులు చేసిన పాపాన పోలేదు. ప్రాజెక్టు కోసం ఐదెకరాలు తీసుకున్నారు. ఇంత వరకూ పరిహారం ఇవ్వలేదు. ఎంతోమంది అధికారులు వచ్చి ఎస్టిమేషన్ వేస్తున్నారేతప్ప పనులు జరగడం లేదు కూటమి ప్రభుత్వంలోనైనా ప్రాజెక్టు పనులు చేస్తే పిడికెడు అన్నం తింటాం

- మలినాయుడు,రైతు

ఏపీవీసీ చైర్మన్‌కు వినతి పత్రం


వెటర్నరీ కౌన్సిల్ అదికారులకు వినతి పత్రం అందిస్తున్న పశువైద్య కళాశాల విద్యార్థులు

ప్రొద్దుటూరు రూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పశువైద్య కళాశాల విద్యార్థులకు ఉపకార వేతనాలు పెంచాలన్న డిమాండ్‌తో విద్యార్థులు విజయవాడలోని ఏపీ వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్ లక్షుమయ్య, రిజిస్ట్రార్ ఈశ్వరరావును కలిసి తమ డిమాండ్లను తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రొద్దుటూరు, తిరుపతి, గడివిడి, గన్నవరంలోని పశువైద్య కళాశాలల నుంచి సుమారు 20 మంది విద్యార్థులు శనివారం విజయవాడలోని పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో వెటర్నరీ కౌన్సిల్ అధికారులతో సంప్రదించారు. విద్యార్థులకు అందిస్తున్న స్టైఫండ్ విషయంపై చర్చిస్తూ వారి సమస్యలను ఏకరువు పెట్టారు. తమ సమస్యపై ప్రభుత్వం స్పందించి జీఓ విడుదల చేసే వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. విజయవాడకు వెళ్లిన విద్యార్థుల్లో శివతరుణ్, మహబూబ్‌బాష, సంజన్, హరికిరణ్, సుధాకర్, తదితరులు ఉన్నారు. మిగిలిన విద్యార్థులు స్థానికంగానే కళాశాల ఆవరణలో 14వ రోజు నిరసన చేపట్టి రిలే సమ్మెను కొనసాగించారు.

విద్యుత్తు షాక్‌తో రైతు తిమ్మయ్య మృతి



మైలవరం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మిరప పంటకు నీరు పెట్టేందుకు పొలంలో మోటరు ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్తు షాక్‌తో రైతు దాసన్నగారి తిమ్మయ్య (36) అక్కడికక్కడే మృతిచెందినట్లు మైలవరం ఎస్ఐ శ్యాంసుందర్‌రెడ్డి తెలిపారు. పోలీసుల వివరాల్లోకెళితే... తొర్రివేముల వాసి తిమ్మయ్య శనివారం సాగు చేసిన మిరప పంటకు నీరు పెట్టేందుకు పొలానికి వెళ్లాడు. కాగా నీరు పారగట్టేందుకు మోటర్ ఆన్ చేయాలని స్టార్టర్‌ను ఆన్ చేస్తుండగా విద్యుత్తు షాక్‌కు గురై మృతిచెందాడు. అనంతరం పోలీసులకు సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకుని జరిగిన ఘటనపై ఆరా తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడు తిమ్మయ్యకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

483 బస్తాల రేషన్ బియ్యం సీజ్ - వ్యక్తి అరెస్టు


రేషన్ బియ్యం సీజ్ చేసిన విజిలెన్స్ అధికారులు

కడప క్రైం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కడప రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసరు జి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు జరిపిన దాడుల్లో విక్రయానికి నిల్వ ఉంచుకున్న 483 బస్తాలు బియ్యంను సీజ్ చేసి వ్యక్తిని అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. అందిన వివరాల మేరకు కడప సీఎస్‌డీటీలతో కలిసి శనివారం సిద్దవటం మండలం మూలపల్లిలోని బత్తుల పుల్లమ్మ మ్యాంగో ఫీల్డ్స్ వద్ద రేకులషెడ్డులో కమ్మపాలెం వాసి మినుకు నాగరాజు పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచాడు. రవాణా చేసేందుకు సిద్ధంగా ఉంచిన 483 బస్తాలు (19060 కేజీలు) బియ్యం బస్తాలు తనిఖీలో బయటపడ్డాయి. వీటి విలువ రూ.8,76,760 ఉంటుందన్నారు. రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని నాగరాజును పోలీసులకు అప్పగించగా అతనిపై 6(ఎ) కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గంజాయి స్వాధీనం - వ్యక్తి అరెస్టు

పోరుమామిళ్ల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న కె.రమణయ్యను అరెస్టు చేసి అతని నుంచి రూ.10వేలు విలువైన 1081 గ్రాములు బరువు గల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరులతో వారు మాట్లాడుతూ పంచాయతీ చిదానందనగర్‌కు చెందిన రమణయ్యను అరెస్టు చేసి అతని వద్ద నుంచి గజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు.

విషపు గుళికలు తిని వ్యక్తి మృతి

ఖాజీపేట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): బుడ్డాయపల్లె వాసి యన్నం రాజశేఖర్ (39) విషపు గుళికలు తిని మృతిచెందాడు. రాజశేఖర్‌కు అప్పులు అధికంగా ఉండడంతో మనస్థాపం చెంది పంటలకు వినియోగించే విషపు గుళికలు తినడాన్ని గమనించిన చుట్టుపక్కలవారు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మోహన్ తెలిపారు.

టిప్పర్లు స్వాధీనం

పోరుమామిళ్ల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న లోడు కలిగిన మూడు టిప్పర్లు, రెండు టిప్పర్లు ఖాళీ టిప్పర్లను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఆరులేన్ల రహదారికి కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తుండగా వాటిని స్వాధీనం చేసుకుని తహసీల్దారు కార్యాలయానికి తరలించారు. ఈ విషయమై తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ టిప్పర్లకు ఎలాంటి అనుమతులు లేవని, వాటిని మైనింగ్ అధికారులకు అప్పజెప్పనున్నట్లు ఆయన తెలిపారు.

మిట్ట వెంకటగారి ఇంట పెళ్లిసందడి

వేడుకగా ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి కుమారుడి వివాహం



నూతన దంపతులు సుధీర్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీ మౌనికలతో వరుడి తండ్రి ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, తల్లి శ్రీదేవి, బావ తేజ్‌దీప్‌రెడ్డి, అక్క సాయి సుజిత - లక్ష్మిమౌనిక తల్లి ద్వారంపూడి అనిత, తండ్రి ద్వారంపూడి ఈశ్వరరెడ్డి, అన్న వెంకటరెడ్డి


నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న వివిధ విద్యాసంస్థల అధినేతలు, రాజకీయ నాయకులు

కడప ఎర్రముక్కపల్లె, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కడప నగరం అక్కాయపల్లెలోని సాయిబాబానగర్ వాస్తవ్యులు, సాయిబాబా విద్యాసంస్థల సీఈఓ మిట్ట వెంకటగారి శ్రీదేవి, సాయిబాబా విద్యాసంస్థల చైర్మన్, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మిట్ట వెంకటగారి రామచంద్రారెడ్డి తనయుడు, సాయిబాబా విద్యాసంస్థల వైస్‌చైర్మన్ మిట్ట వెంకటగారి సాయి సుధీర్‌కుమార్‌రెడ్డి, రాజమండ్రి వాస్తవ్యులు ద్వారంపూడి అనిత, ద్వారంపూడి ఈశ్వరరెడ్డి కుమార్తె లక్ష్మిమౌనికరెడ్డి వివాహం శనివారం తెల్లవారుజాము 4.45 నుంచి 6.15 గంటలలోగా అంగరంగ వైభవంగా జరిగింది. వివాహం కడప నగరం బైపాస్ రోడ్డు రామాంజనేయపురం వద్ద గల మేడా రఘునాథరెడ్డి కన్వెన్షన్ సెంటర్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విచ్చేసి నూతన వధూవరులు సాయిసుధీర్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీమౌనికను ఆశీర్వదించారు. కార్యక్రమంలో కడప ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే అమర్‌నాథ్‌రెడ్డి, మేయర్ సురేష్‌బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మాజీ ఎంఎల్ఏలు శ్రీకాంత్‌రెడ్డి, రఘురామిరెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, వివిధ ప్రాంతాల ఎమ్మెల్సీలు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన అపుస్మా నేతలు, శంకర్‌స్కూల్ అధినేత ఎస్.వి జయకుమార్, పీఆర్ఆర్ఎం ఎడ్యుకేషనల్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.గౌతమ్ కుమార్‌రెడ్డి, జగతి మాంటిస్సోరి ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత లేవాకు నితీష్‌రెడ్డి, సిద్ధార్థ స్కూల్ అధినేత ఎస్.లక్షుమయ్య, సుధా బుక్ సెంటర్ అధినేత యు.శేఖర్, కృపా డ్రస్సెస్ అధినేత రమేష్, గుంటూరు షిర్డీ బుక్‌డిపో అధినేత, విజయవాడ ఎస్.ఆర్. పబ్లికేషన్స్ అధినేత, విజయవాడ శస్త్ర జూనియర్‌కాలేజ్ అధినేత, హైదరాబాద్ ఎడోస్ అధినేత లక్ష్మీకాంత్, వివిధ విద్యాసంస్థల యజమానులు, నాయకులు, శ్రేయోభిలాషులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలి

రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు సభలో జడ్జి స్వర్ణప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి స్వర్ణ ప్రసాద్

కడప మారుతీనగర్, ఫిబ్రవరి 15, (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై ప్రయాణీకులతో బస్సు నడిపే సమయంలో ప్రతి డ్రైవర్ ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలని జడ్జి స్వర్ణ ప్రసాద్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్ఎం కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ వాహనాల్లో రోడ్డుపై వెళ్లే సమయంలో సెల్‌ఫోన్‌లో మాట్లాడడం మంచిది కాదన్నారు. రెప్పపాటులో ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని, అప్రమత్తంగా వుండాల్సిన బాధ్యత ప్రతి వాహన డ్రైవర్లపై వుందన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం చాలా ప్రమాదమన్నారు. కొందరు డ్రైవర్లు వాహనం ఎక్కే ముందు బాగానే వుంటారని, మార్గమధ్యలో ఎక్కడో ఒక చోట తాగి వాహనాలు నడపడం ఫ్యాషన్‌గా మారిందన్నారు. అలాంటి వారిపై చట్టపర చర్యలు తప్పవన్నారు. ఎస్పీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల్లో ఆర్టీసీ పట్ల చాలా గౌరవం ఉందన్నారు. తాను కాలేజీకి వెళ్లే రోజుల్లో ఒక ఆర్టీసీ డ్రైవర్ పట్ల పూర్తి నమ్మకంతో అతను నడిపే బస్సులోనే ప్రయాణం చేశానన్నారు. అంతలా ఆర్టీసీ అన్నా, ఉద్యోగులన్నా విశ్వాసం వుందన్నారు. ఆర్టీసీ ఈడీ చంద్రశేఖర్, మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం టూ వీలర్ దారులే మృత్యువాత పడుతున్నారన్నారు. 306 రోజుల్లో జోన్ వ్యాప్తంగా గల 8 జిల్లాల్లో 233 ప్రమాదాలు జరిగాయన్నారు. ఇందులో 133 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. వీరిలో 55 మంది టూవీలర్ నడిపే వారుకాగా మరో 35 మంది పాదచారులున్నారన్నారు. అనంతరం ప్రమాద రహిత డ్రైవర్లుగా రాష్ట్ర, కడప జోనల్, జిల్లా, డిపో స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆర్.ఎం గోపాల్‌రెడ్డి, ఆర్టీసీ అద్దెబస్సుల సంక్షేమ సంఘం నేత అధికారులు పాల్గొన్నారు.

గల్ఫ్ ఆశలు అనంతలోకాల్లో

గల్ఫ్ కెళ్లిన మూడునెలల్లోనే మృత్యువాత


విలపిస్తున్న కుటుంబ సభ్యులు, కువైట్ ఆస్పత్రిలో...

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పిల్లలు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలని ఆశయం అనంత లోకాల్లో కలిసింది. ఓబులవారిపల్లె మండలం చిన్నఓరంపాడు పంచాయతీ సీఓ కమ్మపల్లె హరిజనవాడ వాసి కొప్పల రవికుమార్(39) గల్ఫ్‌దేశంలో మృత్యువాత పడ్డాడు. కొప్పల పెంచలయ్యకు వ్యక్తికి ఇద్దరు కుమారులు. భార్య కొంతకాలం కిందట అనారోగ్యంతో మృతి చెందింది. వీరిలో రవికుమార్ ఇంటర్ చదివి పదేళ్ల కిందట కువైట్ వెళ్లి వచ్చాడు. అనంతరం వివాహం చేసుకుని పొలంలో తమలపాకు సాగు చేస్తూ జీవనాధారం కొరకు ఆటో, జీపు నడుపుతూ కుటుంబాన్ని పోషించేవాడు. ముగ్గురు పిల్లల చదువు కోసం డబ్బు సరిపోక వ్యవసాయాన్ని వదిలిపెట్టి, వాహనాలను అమ్మి 2024 నవంబరు 26న గల్ఫ్‌దేశానికి పయనమయ్యారు. అక్కడ షేక్ ఇంట్లో పనిచేస్తూ, మరికొంత డబ్బు వెచ్చించి బయట పనులు చేసేందుకు సిద్ధమై సెంట్రింగ్ పనులకు కుదిరాడు. కొన్ని రోజులుగా పనులకు వెళుతూ కష్టమైనా నెట్టుకొస్తుండేవాడు. పనులు చేసే క్రమంలో పని ప్రదేశంలో కాలుజారి కింద పడడంతో ఫిబ్రవరి 12న మృతిచెందాడు. దీంతో కువైట్‌లో ఉన్న తమ్ముడు శ్రీనివాసులు ద్వారా ఇంటివద్ద ఉన్న తండ్రి, కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేశారు. కువైట్ నుంచి మూడు రోజుల అనంతరం శవాన్ని తీసుకుని తమ్ముడు శనివారం గ్రామానికి వచ్చాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు, భార్య తండ్రి, పిల్లలు శోకాలు చూపరులను కంటతడి పెట్టించింది.

సమష్టి కృషితో 'స్వచ్ఛ కడప'గా తయారు చేద్దాం : ఎమ్మెల్యే






కడప నగరంలో ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే మాధవి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కమిషనర్ తదితరులు... ప్రతిజ్ఞ చేస్తున్న వీసీ కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్... ఎస్పీ కార్యాలయ ఆవరణంలో పరిశుభ్రతా చర్యలు

కడప ఎర్రముక్కపల్లె, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): సమష్టి కృషితో 'స్వచ్ఛ కడప'గా తయారు చేద్దాం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే మాధవి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం కడప నగరంలో వన్‌టౌన్ సర్కిల్ వద్ద స్వర్ణ 'ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతివారం రెండు రోజులు నగరంలోని ప్రతి డివిజన్‌లో తిరుగుతూ స్వచ్ఛ కడపను తయారు చేసుకోవాలని ప్రజలను కోరారు. మున్సిపల్ కమిషనర్, కార్పొరేటర్ జఫ్రుల్లా జిలాని బాషా, జియావుద్దీన్, ఖాజాపీర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.

వైవీయూలో...

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని యోగివేమన విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాలలో విద్యార్థులు స్వచ్ఛందంగా పరిసరాలలో ఉన్న చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.కృష్ణారెడ్డి, ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ ఎస్.రఘునాథరెడ్డి, కులసచివులు ఆచార్య పి.పద్మ, ప్రొద్దుటూరు వైవీయూ వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జయరామిరెడ్డి విద్యార్థులతో కలిసి శ్రమదానం చేశారు. ప్రతినెలా మూడో శనివారం కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

పోలీస్‌స్టేషన్లలో పరిశుభ్రతా చర్యలు

కడప క్రైం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు కడప నగరంలోని పోలీసుస్టేషన్ల ఆవరణంలో శనివారం పోలీసు అధికారులు, సిబ్బంది 'స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ దివస్' కార్యక్రమం చేపట్టారు. ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పోలీసుస్టేషన్ల చుట్టూ శుభ్రం చేయడంతో పాటు ఆవరణంలోని చెత్తచెదారం, పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేశారు.

పారిశుధ్యం మెరుగుతో గ్రామాలు అభివృద్ధిబాట

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్యం మెరుగుతో గ్రామాలు అభివృద్ధిబాట పడతాయని ఎంపీడీఓ రామాంజనేయరెడ్డి, ఈఓఆర్డీ శారద, డీఎల్‌పీఓ రమాదేవి అన్నారు. శనివారం మండలంలోని నల్లపురెడ్డిపల్లెలో 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. నల్లపురెడ్డిపల్లె పాఠశాల నుంచి గ్రామవీధుల్లో ప్లకార్డులు చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. దుకాణాలు, హోటళ్లు, ఇళ్ల వద్దకెళ్లి చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ఇంటింటికి వచ్చే పారిశుధ్య కార్మికులకు అందజేయాలని సూచించారు. తడి, పొడిచెత్తలను వేరుచేసి ఇవ్వాలన్నారు. ప్రతిరోజు ఇలా చేయడం వల్ల గ్రామాలలో పారిశుధ్యం మెరుగుపడడంతో పాటు చెత్త నుంచి సంపద తయారు అవుతుందన్నారు. తద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూరి తిరిగి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు చేపట్టే అవకాశం ఉంటుందన్నారు. గ్రామం అభివృద్ధి బాటపట్టేందుకు మొదటి అడుగు పారిశుధ్యం మెరుగేఅని ప్రజలకు సూచించారు. అనంతరం హరితరాయబారులను శాలువ, పూలమాలలతో సత్కరించారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

పులివెందుల టౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని పులివెందుల ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి అన్నారు. శనివారం 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ దివస్'లో భాగంగా పట్టణంలో బండి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐతో పాటు ఎస్‌ఐ ఎస్.రామప్రసాద్ హాజరై మాట్లాడారు.

కమలాపురం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని నగర పంచాయతీ కమిషనరు జగన్నాథం తెలిపారు. శనివారం నగర పంచాయతీ పరిధిలో 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టరు బాల నరసింహులు, మెప్మా సీవోఎస్ లావణ్య, ప్రజోత్, మెప్మాసిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నూరు: స్వచ్ఛత మనందరి బాధ్యత అని ఎంపీడీవో కిరణ్‌మోహన్‌రావు, ఈవోఆర్‌డీ సురేశ్‌బాబు, పీహెచ్‌సీ వైద్యాధికారి వి.చెన్నారెడ్డి అన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమం నిర్వహించారు. ఇళ్లు, వీధులను ఎలా పరిశుభ్రంగా ఉంచుకోవాలి, రోగాలను దరికి రానీయకుండా ఏం చేయాలి, ఆరోగ్యవంతమైన జీవితానికి ఎలా నడుచుకోవాలి అన్న వాటిపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటేశ్, అంగన్వాడీ సూపర్‌వైజర్లు గురమ్మ, మహిళా కార్యదర్శులు చంద్రకళ, అన్ని గ్రామ పంచాయతీల సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

వల్లూరు: గ్రామాల్లో పారిశుభ్యతకు మొదటి ప్రాధాన్యతనిస్తామని తహసీల్దారు శ్రీవాణి, ఎంపీడీవో రఘురామ అన్నారు. ఇందులో భాగంగా జడ్పీ హైస్కూలు విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పీవోపీఆర్డీ శ్రీధర్, హెచ్‌ఎం శ్రీనివాసులు, ఉపాధి ఐకేపీ అంగన్వాడీ సచివాలయ కార్యదర్శి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రి: నందిమండలం, పెండ్లిమర్రి గ్రామాలలో విద్యార్థులు, పీహెచ్‌సీ సిబ్బంది కలిసి పరిసరాలను శుభ్రపరిచి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీ సీఈవో ఓబులమ్మ హాజరై మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నపుడే మనం కూడా ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో జగన్ మోహన్‌రెడ్డి, వైద్యుడు వినయ్‌కుమార్ రెడ్డి, కార్యదర్శులు లక్ష్మీపతి, రమాదేవి పాల్గొన్నారు.

జడ్పీ ఆవరణంలో..

కడప రూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : జడ్పీ ఆవరణంలోని జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం (డీపీఆర్‌సీ)లో డీపీఆర్‌సీ ప్రిన్సిపాల్ సి. ఓబులమ్మ, వైస్ ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు పరిపాలనాధికారి(ఏవో) బండపల్లి నాగభూషణం, అధికారులు, ఉద్యోగులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో డి.జి.టి.ఎం.ఎ.వి సురేష్ కుమార్, జూనియర్ అసిస్టెంట్స్ సరళ, ఏడీపీఎం హుస్సేన్, వి. సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో...

మండల కేంద్రంలో అధికారులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛ భారత్ ఆవశ్యకత గురించి ప్రతిజ్ఞ చేశారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

● సీఎంకు ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి వినతి



సీఎంకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే

కమలాపురం రూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : కమలాపురం నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిసి ఎమ్మెల్యే పుత్తాక్రిష్ణచైతన్యరెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరామన్నారు. కమలాపురం నియోజకవర్గం అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చాలని సీఎంను కోరగా, ఆయన సానుకూలంగా స్పందించి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మీకు సహకరించి అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యేకు తెలిపినట్లు ఆయన తెలిపారు. త్వరితగతిన పాపాఘ్నినది వంతెన నిర్మాణానికి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ముఖ్యంగా సర్వరాయసాగర్ అందుబాటులోకి వస్తే రైతులు తాగునీటితో సస్యశ్యామలంగా ఉంటారని, అదే విధంగా కమలాపురం నియోజకవర్గమే కాకుండా కడపకు కూడా తాగునీరు తక్కువ ఖర్చుతో అందించే అవకాశం ఉన్నట్లు సీఎం దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి అన్ని విధాలా నియోజకవర్గం అభివృద్ధికి అండగా ఉంటానని సీఎం హామీ ఇచ్చినట్లు తెలిపారు. అందుకు ఆయన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

'కక్షసాధింపు రాజకీయాలు మానుకోవాలి'

కడప ఎర్రముక్కపల్లె, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి చేసిన ఆరోపణల్లో నిజం లేదని వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దేవిరెడ్డి ఆదిత్య పేర్కొన్నారు. శనివారం వారు వైసీపీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ వాళ్లు ఎవరి అనుమతి లేకుండా వాటర్‌ప్లాంట్‌లు కట్టారని, వాటర్‌ప్లాంట్ వాడుకొని కరెంట్ బిల్లులు స్కూల్ వాళ్లు కడుతున్నారని ఆరోపించారన్నారు. స్కూల్ వాళ్లు అబ్జక్షన్ చెబితే స్థానిక ప్రజలు మాకు ఫిర్యాదు చేశారని, వాటర్‌ప్లాంట్‌లు తొలగించామని చెప్పామన్నారు.

కంప్యూటర్ల వితరణ

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): వైవీయూ కంప్యూటర్ సైన్స్ విభాగ పూర్వ విద్యార్థులు (2008-2011 బ్యాచ్) రూ.లక్ష విలువచేసే ఐదు కంప్యూటర్లను వితరణ చేశారు. వైవీయూ వీసీ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల కృషి అభినందనీయమన్నారు.

పుష్పయాగంతో ముగిసిన విజయదుర్గాదేవి వార్షిక బ్రహ్మోత్సవాలు



విజయదుర్గాదేవి ఆలయ కోనేరులో త్రిశూల స్నానాలు ఆచరిస్తున్న దృశ్యం

కడప కల్చరల్, ఫిబ్రవరి 15 ఆంధ్రజ్యోతి: విజయదుర్గాదేవి ఆలయ 23వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా ఉదయం 11 గంటలకు మహాపూర్ణాహుతి కార్యక్రమాన్ని ఆలయ వ్యవస్థాపకులు సుధా మల్లికార్జునరావు కుటుంబ సభ్యులతో కలిసి ఘణంగా నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు ఆలయంలోని ధ్వజస్థంభంవద్ద ధ్వజ అవరోహణ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు కుడిముద్దలను పంపిణీ చేశారు. అనంతరం అమ్మవారి కోనేరులో త్రిశూల స్నానం నిర్వహించారు. తదుపరి రాత్రి 8 గంటలకు వివిధ రకాల పూలతో అమ్మవారికి పుష్పయాగ కార్యక్రమం అత్యంత నయనానందకరంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తిలకించి పులకించారు.

ప్రత్యేక నిధులతో మరింత సుందరంగా కడప శిల్పారామం

కడప కల్చరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కడప శిల్పారామాన్ని ప్రత్యేక నిధులతో మరింత సుందరంగా తయారు చేస్తామని శిల్పారామాల రాష్ట్ర చైర్ పర్సన్ మంజులారెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులను తీసుకొచ్చేలా కృషి చేస్తామన్నారు. ఆమె శనివారం కడప శిల్పారామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీపీటీ పద్ధతిలో రీస్టార్ట్‌లో అవకాశం కల్పిస్తామన్నారు. పిల్లలు ఆడుకునేందుకు వీలుగా కొత్త గేమ్‌లకు అనుమతిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఓటమి ఎరుగని ధీరుడు శివాజీ మహరాజ్



కడప నగరంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కడప కల్చరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఓటమి ఎరుగని ధీరుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ అని ఏవీఆర్ గ్రూప్స్, ఇనిస్టిట్యూషన్స్ అధినేత, ఛత్రపతి శివాజీ మరాఠా సేవాసంఘ్ గౌరవాధ్యక్షుడు అంబారపు వెంకటేశ్వర్లు కొనియాడారు. మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా శనివారం ఛత్రపతి శివాజీ మరాఠా సేవాసంఘ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9 గంటలకు నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రారంభించారు. పలువురు సంఘ్, ఐక్యవేదిక ప్రతినిధులు పాల్గొన్నారు.

మీటర్ రీడర్లకు ఉద్యోగభద్రత కల్పించాలి

కడప సెవెన్ రోడ్స్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగభద్రత కల్పించాలి ఏఐటీయూసీ నేతలు డిమాండ్ చేశారు. శనివారం కడప ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయ వరణంలో రాష్ట్ర ప్రథమ మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు బండి రామలింగారెడ్డి, జిల్లా కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, నాయకులు నాగిరెడ్డి మాట్లాడుతూ ఆదాని సంస్థ వాళ్లు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్న తరుణంలో మీటర్ రీడర్లకు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని, మీటర్ రీడర్లకు నెల వారి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కడప జిల్లా మీటర్ రీడర్స్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు షేక్ గఫార్ బాషా, రసపుత్ర కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

చిరుతపులులపై ప్రజలకు అవగాహన

లింగాల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): రామాపురం గ్రామంలో చిరుతపులుల గురించి అటవీ అధికారులు శనివారం కరపత్రాలను పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. చిరుతపులులు సాధ్యమైనంత వరకు మనుషులపైకి రావని, అవి కనిపిస్తే తరమకుండా పక్కకు తప్పుకోవాలన్నారు. పొలాలకు విద్యుత్ తీగలు అమర్చకూడదన్నారు. పంటలకు నష్టం వాటిల్లితే దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు గోపాలకృష్ణ, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు: ఆర్డీఓ



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీఓ జాన్ ఇర్విన్

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు వస్తారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు ఉండాలని కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్ తెలిపారు. శనివారం పొలతల క్షేత్రంలో అన్ని శాఖల అధికారులతో ఆర్డీఓ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానంలో జరిగిన ఏర్పాట్లను పరిశీలించి భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై ఈఓ కృష్ణానాయక్‌ను అడిగి తెలుసుకున్నారు.

భార్యను హత్య చేసిన భర్త అరెస్టు

కడప క్రైం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : కడప నగరం చిన్నమునిరావువీధిలో నివాసం ఉంటున్న పఠాన్ జమీల (28)ను హ్యా చేసిన ఆమె భర్త ఇమ్రాన్‌ఖాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఇమ్రాన్‌ఖాన్‌ను గౌస్‌నగర్‌లో సీఐ బి.నాగార్జున, ఎస్‌ఐ ఎస్‌కేఎం హుసేన్ తమ సిబ్బందితో కలిసి అరెస్టు చేశారు. అతన్ని కోర్టులో హాజరుపరచగా రిమాండుకు తరలించారు.

రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): భూమిగల ప్రతి రైతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఓబులేసు తెలిపారు. శనివారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ రైతులకు ఒక గుర్తింపు కార్డు పంపిణీ చేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయన్నారు. ఈ కార్డు రిజిస్ట్రేషన్ నెంబరు కోసం రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంక్ అకౌంట్ పుస్తకం, రేషన్ కార్డుతో పాటు ఆధార్ కార్డుతో లింకు అయిన మొబైల్ నెంబరు తప్పనిసరిగా ఉండాలన్నారు. వీటితో పాటు పాస్ పోర్టు సైజు ఫోటో తీసుకొని రైతు సేవాకేంద్రంలోకి వెళ్లి ఆన్‌లైన్ చేయించుకోవాలన్నారు.

నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

చెన్నూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో బి.కిరణ్‌మోహన్‌రావు అన్నారు. శనివారం స్థానిక రెండో సచివాలయ ఆవరణంలో భారతీయ రిజర్వు బ్యాంకు సహకారంతో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంటు సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కెనరా బ్యాంకు ఎఫ్ఎల్ సీఈ వరప్రసాద్, కెనరా బ్యాంకు రిటైర్డ్ మేనేజరు క్రిష్ణారెడ్డి, డెవలప్‌మెంటు సొసైటీ అధ్యక్షుడు క్రిష్ణయ్యయాదవ్, కె.ఉదయకుమార్, ఏపీఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పుష్పగిరిలో అన్నదానం

వల్లూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : దేవదాయ శాఖ ఆధ్వర్యంలో పుష్పగిరి క్షేత్రంలో ప్రతి శనివారం అన్నదానం నిర్వహించనున్నట్లు ఆ శాఖ ఈవో తెలిపారు. భక్తులు దూర ప్రాంతం నుంచి వస్తున్నారని, వారిని దృష్టిలో ఉంచుకుని అధికారులు, కలెక్టరు ఆదేశాల మేరకు ప్రతి శనివారం అన్నదానం చేపడుతున్నట్లు తెలిపారు. కాగా శనివారం ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఏటూరు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశామన్నారు.

రైతులకు సాయమేదీ: కాంగ్రెస్

కడప కలెక్టరేట్, ఫిబ్రవరి15(ఆంధ్రజ్యోతి): సూపర్ సిక్స్ పథకాల పేరుతో ఊదరగొట్టిన కూటమి సర్కారు రబీలో రైతులకు రూ.20 వేల సాయం అందించడంలో విఫలమైందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి శనివారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాత సుఖీభవ ఇస్తామని ఖరీఫ్‌లో మొండిచేయి చూపిందన్నారు. కౌలు రైతులకు రైతు భరోసా అందేలా అవాంతరాలను తొలగించి వారిని ఆదుకోవాలన్నారు. తల్లికి వందనం పేరుతో 1 నుంచి డిగ్రీ చదివే విద్యార్థులకు ఏటా రూ.15 వేలు ఇస్తామని మరిచారన్నారు.

కడపలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయండి

కడప ఎర్రముక్కపల్లె, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కడప నగరంలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని పాస్టర్ల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం కడప నగరం ద్వారకా నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవికి కడప పాస్టర్లు వినతిపత్రం అందించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ కోసం కృషి చేస్తానన్నారు. బిషప్ దేవన్న, కడప నగరంలోని పాస్టర్లు మల్లెం విజయభాస్కర్, కస్తూరి సుధాకర్, కె.డేవిడ్ రాజు, చార్లెస్ విజయ్ కుమార్, రాజన్న, విజయశేఖర్, జోసెఫ్, సత్యమయ్య, అమర్‌నాథ్, బ్రదర్ వినయ్, పి.విజయ్‌కుమార్, జాన్సన్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

కడప ఎర్రముక్కపల్లె, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కడప నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యమని కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే నివాసంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాదర్బార్ ద్వారా ప్రజలు తమ సమస్యలు ఎమ్మెల్యేకు నేరుగా విన్నవించుకునే అవకాశం ఉందన్నారు.

'ఆ స్థలాన్ని సైనిక్ డిపార్ట్‌మెంట్‌కే కేటాయించాలి'

కడప మారుతీనగర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కడప నగరం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని సైనిక్ భవన్ ఎదురుగా ఉన్న 0.5 సెంట్ల ఖాళీ స్థలాన్ని తిరిగి సైనిక్ డిపార్ట్‌మెంట్‌కే కేటాయించాలని సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.వి.రావు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం జిల్లా సైనిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆ స్థలాన్ని 1994లో గుర్తింపు లేని ఎక్స్ సర్వీస్‌మెన్ పెన్షనర్ల అసోసియేషన్‌కు నాటి తహసిల్దార్ ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చారన్నారు. ఆ ఆర్డర్స్‌ను రద్దు చేసి సైనిక డిపార్ట్‌మెంట్‌కే కేటాయించాలని కోరారు.

కేసు నమోదు

కడప క్రైం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : కడప నగరం ఎర్రముక్కపల్లెలో యువకుడిపై కత్తితో దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. ఓ చికెన్‌సెంటరులో ఖలీల్, ఇర్ఫాన్‌లో పనిచేస్తుండేవారు. ఇర్ఫాన్‌పై ఓనరుకు ఫిర్యాదు చేయడంతో శనివారం ఖలీల్‌పై ఇర్ఫాన్ కత్తితో దాడి చేసి గాయపరిచాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

ప్రొద్దుటూరు రూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం గోపవరం పంచాయతీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటి వద్దకు వెళ్లి తడి, పొడి చెత్త వేరు చేసి పంచాయతీ పారిశుధ్య కార్మికులకు అందించాలని సూచించారు. పారిశుధ్యంపై అవగాహన చేపట్టి మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచు మోసే, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి, పంచాయతీ అధికారులు, విద్యార్థులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

● కొత్తపల్లె పంచాయతీ పరిధిలో సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఖాదర్‌బాద్ జడ్పీ హైస్కూలు విద్యార్థులు ఉపాధి హామీ కూలీలు గ్రీన్ అంబాసిడర్లతో ర్యాలీ నిర్వహించి రిలయన్స్ పెట్రోలు బంకు కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.

జమ్మలమడుగు..: జమ్మలమడుగు మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే విధంగా పనిచేయాలని టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి మున్సిపల్ సిబ్బందికి సూచించారు. శనివారం జమ్మలమడుగులో పాత బస్టాండు కూడలిలో మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహం వద్ద మానవహారంగా పాల్గొని భూపేశ్‌రెడ్డి, కమిషనర్ వెంకటరామిరెడ్డి, కూటమి నేతలు, పారిశుధ్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సింగరెడ్డి నాగేశ్వరరెడ్డి, గోనా పురుషోత్తంరెడ్డి, బాలపుల్లారెడ్డి, జంబాపురం రమణారెడ్డి, కన్నెలూరు నవనీశ్వర్‌రెడ్డి, డి.షబ్బీర్, వంగల నాగేంద్రయాదవ్, పొన్నతోట మల్లికార్జున, కౌన్సిలర్ బాణ శివరామలింగారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.


ఖాజీపేట బస్టాండు కూడలిలో మానవహారంగా ఏర్పడ్డ అధికారులు, విద్యార్థులు

మైదుకూరు రూరల్..: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి, పర్యావరణాన్ని కాపాడండి అని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణ నుంచి రాయల్ సర్కిల్ వరకు మున్సిపాలిటీ, మెప్మా అధికారులు,విద్యార్థులు స్వర్ణాంధ్ర,స్వచ్ఛాంధ్ర ర్యాలీని నిర్వహించారు. రాయల్ సర్కిల్ వద్ద విద్యార్థులు మానవహారంగా నిలిచారు.

బద్వేలు..: బద్వేలు మున్సిపాలిటీలోని కోటవీధి బాలికోన్నత పాఠశాలలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్రపై కార్యక్రమంపైఅవగాహన కల్పించా రు. ప్రతి నెలా మూడో శనివారం నిర్వహిం చే స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రపై పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని తెలిపారు.


జమ్మలమడుగు పాత బస్టాండులో ప్రతిజ్ఞ చేస్తున్న భూపేశ్‌రెడ్డి తదితరులు

ఖాజీపేట..: గ్రామాలోని ప్రజలు శుభ్రత పాటించినప్పుడే అభివృద్ధి చెందుతామని ఎంపీడీవో వెంకటరమణ అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండు కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగస్వర్ణలత, వెలుగు ఏపీఎం శైలజ, పంచాయతీ సెక్రటరీ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




ప్రొద్దుటూరు.. గోపవరంలో పారిశుధ్యంపై ప్రజలకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, మైదుకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపాలిటీ అధికారులు, బద్వేలులో తడి, పొడిచెత్త వేరు చేసే విధానాన్ని వివరిస్తున్న కమిషనర్ నరసింహారెడ్డి

వైభవంగా గంగాభవానీ విగ్రహ ప్రతిష్ఠ



ప్రొద్దుటూరు రూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): శ్రీభాకరాపేట గంగాభవానీ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం పట్టణ శివారులోని కాలువకట్ట, పొట్టిపాడు రోడ్డులోనున్న శ్రీ భాకరాపేట గంగాభవానీ ఆలయాన్ని నూతన హంగులతో నిర్మించి విగ్రహ ప్రాణప్రతిష్ఠ, దేవాలయ కలశస్థాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టీడీపీ నాయకుడు పొట్టు లక్ష్మీరెడ్డి, ఆవుల ఈశ్వరరెడ్డి, రమణారెడ్డి, ఆలయ కమిటీ నిర్వాహకులు, దాతలు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మతల్లి వార్షిక వేడుకలు



ప్రొద్దుటూరు టౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కొత్తపల్లె పంచాయతీ అమృతానగర్‌లోని పెద్దమ్మ తల్లి ఆలయంలో శనివారం అమ్మవారి జన్మదిన వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం లోకకల్యాణార్థం హోమాలు నిర్వహించారు. మధ్యాహ్నం దాతల సహకారంతో అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అమృతానగర్ ప్రజలు పాల్గొన్నారు.

రేపు పెద్దమ్మ తల్లి 26వ వార్షిక వేడుకలు



మైదుకూరు రూరల్ ,ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి) : మైదు కూరు పట్టణంలోని పాతూరు లో వెలసిన పెద్దమ్మతల్లి 26వ వార్షిక వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ,రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

ఇందిరానగర్ నుంచి స్కూలును తరలించవద్దు


నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

పోరుమామిళ్ల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఇందిరానగర్‌లోని 3, 4, 5 తరగతులను కొరపాటిపల్లె స్కూలులో విలీనం చేయడం సమంజసం కాదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టిశ్రీనివాసులు అన్నారు. శనివారం ఇందిరానగర్ స్కూలు లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు అందరూ కలిసి స్కూలు తరలించవద్దని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇందిరానగర్ స్కూలుకు రామచంద్రాపురం,రాజీవ్ కాలనీ నుంచి విద్యార్థులువస్తుంటారని, ప్రతి రోజూ తల్లిదండ్రులు తమ పిల్లలను స్కూలు వద్దకు వచ్చి విద్యార్థులను చేర్చి వెళుతుంటారన్నారు.

ఇందిరానగర్ నుంచి కొరపాటిపల్లె వద్దకు వెళ్లి తల్లిదండ్రులు ప్రతిరోజూ విద్రార్థులను చేర్చి వచ్చే పరిస్థితి ఉండదన్నారు. ప్రతిరోజూ 2 కి.మీ దూరం విద్యార్థులు ఒంటరిగా వెళ్లాలంటే కష్టంగా ఉంటుందన్నారు. జీవో నెం.117 ప్రకారం గ్రామస్థుల అనుమతి లేకుండా స్కూలు మార్చడం సరైందికాదన్నారు. కార్యక్రమంలో విద్యాకమిటీ ఛైర్మన్ పెంచలయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నగదు, నిత్యావసర వస్తువుల వితరణ

ప్రొద్దుటూరు టౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు గూడెం చెరువుకు చెందిన ఊసువాండ్ల వెంకటేష్ కుటుంబానికి తొగటవీర క్షత్రియ ఉద్యోగ, వృత్తి నిపుణుల సంక్షేమ సేవా సంఘం నాయకులు ఆర్థిక, నిత్యావసర వస్తువులను అందజేశారు. శనివారం తొగటవీర క్షత్రియ ఉద్యోగ, వృత్తినిపుణుల సంక్షేమ సేవా సంఘం కార్యాలయంలో రూ.5 వేలు విలువైన నిత్యావసర వస్తువులు, రూ.15 వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు డాక్టర్ కుండా నాగరాజు , గౌరవాధ్యక్షులు విశ్వేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రొద్దుటూరు టౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఈనెల 16వ తేదీన బాలాజీ కల్యాణ మండపంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇర్ఫాన్‌బాష తెలిపారు. ప్రముఖ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, సాధారణ జబ్బులతోపాటు గుండెజబ్బులు, స్త్రీవ్యాధులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా ఇస్తారని తెలిపారు. బీపీ, షుగర్, ఈసీజీ, ఏకో పరీక్షలు, గుండెజబ్బులవారికి అవసరమైతే యాంజియోగ్రామ్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రజలు ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మార్క్‌ఫెడ్ ద్వారా పుప్పు శనగను కొనాలి

ఎర్రగుంట్ల, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): ఏపీ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో మార్క్‌ఫెడ్ ద్వారా పప్పుశనగను కొనాలని రైతు సంఘం నాయకులు ఎంవీసుబ్బారెడ్డి, ఇల్లూరు క్రిష్టారెడ్డి కోరారు. విత్తన సమయంలో క్వింటా రూ.7వేలకు ప్రైబడి కొని రైతులు సాగుచేశారన్నారు. ఎకరాకు రూ.20వేలు పెట్టుబడులు పెట్టి కష్టపడి పండించిన పంటకు నేడు దళారులు కేవలం రూ.5వేల నుంచి 5,500వరకు మాత్రమే కొనడం దారుణమన్నారు. ఈకార్యక్రమంలో మహానందరెడ్డి, చిన్నపురెడ్డి, గొర్రెఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

సబ్‌జైలు తనిఖీ


బియ్యం పరిశీలిస్తున్న జడ్జి సత్యకుమారి

ప్రొద్దుటూరు,ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి) : ప్రొద్దుటూరు సబ్‌జైలును శనివారం అదనపు జిల్లా జడ్జి సత్యకుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ (నల్సా) 2024 పథకాలు, లీగల్ సర్వీసు హెల్ప్ లైన నెంబరు 15100కు చేయాలని ఆమె వెల్లడించారు. మండల న్యాయసేవాధికార సంస్థ ప్రొద్దుటూరు పారా లీగల్ వలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సబ్‌జైలు సూపరింటెండెంట్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

రాయలసీమ మాలల యుద్ధగర్జనకు తరలిరండి

బద్వేలు రూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 23న కర్నూలు పట్టణంలోని ఎగ్జిబిషన్ గ్రౌండులో నిర్వహిస్తున్న రాయలసీమ మాలల యుద్ధ గర్జనకు సీమ జిల్లాల్లోని మాలలందరూ తరలిరావాలని మాలమహాసభ జాతీయ అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు పిలుపునిచ్చారు. శనివారం బద్వేలు పట్టణానికి వచ్చిన ఆయన కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్లపల్లి మురళి, నాగదాసరి చెన్నరాయుడు, గంగయ్య, బండి ఓబయ్య, వంకెల సుబ్బరాయుడు, దాసరి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదల జోలికొస్తే తిరుగుబాటు తప్పదు

బద్వేలు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : పేదల ఇళ్ల జోలికొస్తే నిరంతర పోరాటం తప్పదని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక సీపీఐ కార్యాలయం జేవీ.భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ హయాంలో పేదలకు ఇల్లు దక్కకపోవడంతో పోరాటాలు చేసి వీపీకుంట, బద్వేలు మండలం లోని కొత్తపల్లె, భాకరాపేట వద్ద గుడిసెలు వేసుకుని కాలక్రమంలో చిన్నపాటి రేకులషెడ్లు నిర్మించుకున్నారన్నారు. వాటి తొలగించాలని చూడడం బాధాకరమని, ఇందుకు వైసీపీవారికి కూటమి వారు వంతపాడడం సిగ్గుచేటన్నారు. పేదల ఇళ్ల జోలికొస్తే సోమవారం నుంచి ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏరియా కార్యదర్శి మస్తాన్, కార్యవర్గ సభ్యులు బాలు, పి.వి.రమణ, ఇమ్మానుయేల్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎం సహాయ నిధి

జమ్మలమడుగు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి అన్నారు. శనివారం జమ్మలమడుగు టీడీపీ కార్యాలయంలో పలువురు పేదలు వివిధ సమస్యలపై దరఖాస్తు చేసుకున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవగుడి యాత్ నాగేశ్వరరెడ్డి, జంబాపురం రమణారెడ్డి, వంగల నాగేంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

కాశినాయన ఫిబ్రవరి15 (ఆంధ్రజ్యోతి): ఈనెల 17వ తేదీ సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మైథిలీరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపీపీ నల్లేరు పోలమ్మ అధ్యక్షతన నర్సాపురంలోని వెలుగుకార్యాలయ సభా భవనంలో ఉదయం 10.30గంటలకు నిర్వహిస్తారన్నారు.

ప్రొద్దుటూరు ఇన్‌చార్జ్ కమిషనర్‌గా షేక్ దస్తగిరి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : ప్రొద్దుటూరు మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్‌గా మున్సిపల్ డీఈ షేక్ దస్తగిరి శనివారం బాధ్యతలు తీసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున వారం రోజులు సెలవు పెట్టి కుటుంబసమేతంగా కుంభమేళకు వెళ్లారు. ఆమేరకు డీఈ దస్తగిరి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు.

ప్రతి రైతూ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలి

కాశినాయన ఫిబ్రవరి15(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో భూమి ఉన్న ప్రతిరైతు భూవిశిష్ట సంఖ్యకు తప్పని సరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏవో జయలక్ష్మి పేర్కొన్నారు.శనివారం ఆమె ఓబుళాపురం గ్రామసచివాలయంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. గ్రామసచివాలయానికి వెళ్లేటప్పుడు ఆధార్‌కార్డు, ఆధార్‌కు లింక్ అయిన సెల్, 1బీ వెంటతీసుకొని రావాలని కోరారు.

పీహెచ్‌సీలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

ప్రొద్దుటూరు రూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కామనూరు ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. శనివారం ఉదయం ఆయన పీహెచ్‌సీకి చేరుకుని అక్కడి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పారిశుధ్యం సరిగా లేకపోవడంతో సిబ్బందిపై మండిపడ్డారు. ఆస్పత్రి ఆవరణం, పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అనీఫ్‌బాబా, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దళారులపై చర్యలు తీసుకోవాలి

ప్రొద్దుటూరు టౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): అమృతానగర్‌లో ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారుల నుంచి డబ్బులకోసం డిమాండ్ చేస్తున్న దళారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. దళారుల వేధింపులు తట్టుకోలేకనే గతంలో పట్టాలు పొందిన లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోలేకపోయారని తెలిపారు. రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులకు తెలిపినా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

19న మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : ఏపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన చంద్రన్న స్వయం ఉపాధి 2024- 2025 సంవత్సరానికి దరఖాస్తు చేసుకున్న ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో యువతీ యువకులకు బ్యాంక్ రుణాలకు ఫిబ్రవరి 19న మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఇన్‌చారి కమిషనర్ దస్తగిరి ఓప్రకటనలో తెలిపారు. బీసీ, ఈబీసీ కమ్మ,కాపు, రెడ్డి, ఆర్యవైశ్య, క్షత్రియ బ్రాహ్మిణ్ కార్పొరేషన్‌ల ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారంతా ఆధార్,రేషన్ కార్డు, ఆదాయ, కుల ధ్రువీకరణ ఒరిజినల్ సర్టిఫికేట్ లుతీసుకోని 19 తేదీ ఉదయం 10.30 గంటలకు హాజరు కావాలని కమిషనర్ తెలిపారు.

ప్రొద్దుటూరు ఎంపీడీవో కార్యాలయంలో... ప్రొద్దుటూరు రూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు మండల పరిధిలోని వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారిని ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీఓబీఎంఎంఎస్ ద్వారా నమోదు చేసుకున్నవారు తమ అప్లికేషన్లతోపాటు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇతర సంబంధిత పత్రాలతో రావాలన్నారు. ఈనెల 17, 18 తేదీల్లో ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తుల పరిశీలనకు ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు రెండు జతల జిరాక్స్ కాపీలు, ఫొటోలతో లబ్ధిదారులు హాజరుకావాలని సూచించారు.

కొండాపురం..: ఈ నెల 18న బీసీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నాగ ప్రసాద్ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు బ్యాంకు మేనేజర్ల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించబడు తాయన్నా రు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూలకు తప్పక హాజరు కావాలని ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలిపారు.

అట్లూరు..: మండలంలో నివాసం ఉంటున్న కార్పొరేష న్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఫిబ్రవరి 18న అట్లూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాస్కర్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు ఒరిజినల్ సర్టిఫి కెట్లతో హాజరు కావాల న్నారు. బీసీ, ఓసీ, మైనార్టీ ఈబీసీలకు 30 యూనిట్లకు 380 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో తెలిపారు.

పోరుమామిళ్ల..: ఈ నెల 19 నుంచి బీసీ, ఈబీసీ రాయితీ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమణారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని బీసీ కార్పొరేషన్ నుంచి అందించనున్న రాయితీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న బీసీ, ఈబీసీలకు ఈ నెల 19న స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోరుమామిళ్ల, రంగసముద్రం, అక్కల్ రెడ్డిపల్లె, సంచర్ల, కొరపాటపల్లె, ముసల్‌రెడ్డిపల్లె, దమ్మనపల్లె, పుల్లీడు, చల్లగిరిగెల, రజాసాహెబ్‌పేట,సిద్దవరం పంచాయతీ పరిధిలోని దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. 20న టేకూరు పేట, చిన్నయరసాల, కవలకుంట్ల, తిమ్మారెడ్డిపల్లె, ఎస్.వెంకట్రామాపురం,గానుగపెంట పంచాయతీ పరిధిలోని దరఖాస్తుదా రు లు ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నా రు.

చాపాడు..: ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 19న బుధవారం ఉదయం 10.30 గంటలకు సబ్సిడీ బ్యాంకు రుణాల కోసం సంబంధించి అభ్యర్థుల పత్రాలను పరిశీలిస్తున్నట్లు ఎంపీడీవో వీరకిశోర్ తెలిపారు. బీసీ, కాపు, ఈబీసీ అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకునిరావాలని ఆయన కోరారు.

బద్వేలు రూరల్..: బీసీ, ఈడబ్ల్యుఎస్, కాపు కులాలకు చెందిన సబ్సిడీ లోన్లకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులందరూ ఈ నెల 19న బద్వేలు ఎంపీడీవో కార్యాలయంలోని సభాభవనం లో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో రామనాధరెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు ఒరిజినల్ దరఖాస్తుపారం, కులం, ఆదాయం, ఆధార్, బ్యాంకు పాస్ పుస్తకం తీసుకుని రావాలన్నారు.